విపువీధి

(శుక్లపక్షము)

ఖండకావ్యము

రచయిత: **శ్రీ అయ్యగారి విశ్వేశ్వరరావు**

......తెలుగు దేశాన్నే కాక మానవ ప్రపంచాన్ని కూడా కలవర పెట్టే అనేక సమస్యలను ఆధారంగా చేసుకొని రచించ బడిన ఖండకావ్యసంపుటియే యీవిపువీధి.

......తేట తెలుగు మాటల్ని ముద్దుగా మాటగ ప్రయోగాల చదివేసరికి మీరు విస్మయులవుతారు. ఇదే యీకావ్యంలో ఉండే విశిష్టత.

......హంపీ శిథిలాలు—ఆంధ్రరాష్ట్రం తెలుగు సంస్కృతి, ప్రకృతి పరిశీలన— అనేక విషయాలకు కలంతో సర్వజనాకర్షణీయముగా తమ అమూల్యాభిప్రాయాలతో ఆదరణ చూపించారు

......మీరుకూడా ఈ విపువీధి కావ్యాన్ని చదివి మా సారస్వతకృషికి చేయూత నియ్యాలని మా అభిలాష.

తెల్లని కాగితం, ముద్దుగొల్పే గెటప్. మూల్యం 1–0–0

ముందుగా రూపాయి మనియార్డరు పంపినవారికే పంపబడును.

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు

సంస్కృతాంధ్ర బుక్ డిపో, రాజమహేంద్రవరము.

జయంత జయపాలము

(చరిత్రాత్మక నాటకము)

రచన:

కె. సుబ్రహ్మణ్యశాస్త్రి



ప్రకాశకులు:

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు

సంస్కృతాంధ్ర బుక్ డిపో, రాజమహేంద్రవరము

[illegible] } 1947 { [illegible]

ఇందు వచ్చు పాత్రలు

పురుషులు	స్త్రీలు
విక్రమసింహుడు	భాగ్యవతి
జయపాలుడు	నాగమాలి
వీరసేనుడు	మదనిక
చిత్రకేతుండు	సౌదామిని
చిత్రపాలుండు	
వెంకడు	

 ఇంకా సందర్భానుసారముగా భటులు మొదలగువారు

ప్రకటన

ఈ నాటకమును ముద్రించుట, ప్రదర్శించుట, ఫిల్మ్ చేయుట, రికార్డులిచ్చుట వగైరాలు మా వ్రాతపూర్వకమైన అనుమతి లేనిదే, ఎవరును చేయరాదని యిందుమూలముగా తెలియజేయడమైనది. ఈనియమములు అతిక్రమించినవారు మేము వేయు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

ఇట్లు కాపీరైట్ హక్కుదార్లు

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు, రాజమండ్రి



జయంత జయపాలము

ప్రథమాంకము

నాటక రంగము — ఉద్యానవన ప్రాంగణము

ప్రవేశము — మోహిని యను వేశ్య.

మోహి — (తనలో). లోకములో మా వేశ్యజాతికి స్వాధీనము గాని కార్యమేమున్నది. మేము తలచినచో ప్రతికాలములో కూడ మునులచే జప్పచేతికర్ర నాటిచే బిచ్చమెత్తింపగలము. మునిముచ్చులను మహావేదాంత సంసహ్యాసులం గావించి ముప్పతిప్పలు పెట్టి మూలకు చేర్పువుల నీరు దాగింపగలము. వేదపారాయణ మొనరించు బ్రాహ్మణ ప్రబ్రాహ్మణులచేత గొల్లకనము జరిపించ చేయగలము. ఏకపత్నీ వ్రతస్థుడగు శ్రీరామునంతటివానిని విటశిఖామణిగా నొనరించి పెక్కు రొమ్ము వెంపగలము భోగియోయగని హరిశ్చంద్రునంతటివానిచేత గల్లుబొల్లుల అబద్ధముల చెప్పింపగలము. నేమేల? సృష్టిని దారుమారు చేయగలము. మాలో నిన్నింత మహిమలుంటచేతనే గదా అటు దేవతలు ఇటు భూదేవతలు, ఒకరనేమి రాజులు వేలోకపతి నుండుకొని కూడా మా కాళ్ళు పట్టుకొని కృతార్థులగుచుందురు.

సీ. భామ దొరసరింపజాలని సేతలయిన
ప్రజ్ఞ వారికి వంచనో పాయమానవము
తీసి మొల్లర ముప్పాలు జెలగుచున్న
నాకు నాటి యొవ్వారు చూడ మహిని తేగు

ప్రస్తుతము రాజకుమారుండైయున జయంతుండు. సా. త్రిసుత్తుండైన జయపాలునితో దృఢతర స్నేహపాశ బద్ధుండై యుండె. తనకు నొక భార్యను జూచుటకయి వశ్వశుర గృహంబున కరుగుచున్నాండట! మహారాజు పలుతెఱంగులఁ గుమారుని మందలించినను ఆతఁడు [illegible] కున్నాండట. నిన్నటి దినమున మహారాజగారు సింహసభలో [illegible] రింపఁజాలని కార్యము లేదనుచున్నారుగదా జయంతజయపాలుర [illegible] మిని భంగము కలుగఁజేయుటకు రాజాశిలో నెవ్వఁడైనఁగాని సామర్థ్యమున్నవాడని ప్రశ్నించిరఁట, తోడనే మహామంత్రులనౌదు నన్నుఁ జేర్చుకొని నారట, కాఁబట్టి యీసమయమున నా ప్రజ్ఞను జూపవలయును. ప్రవిత్రముగానయిన క్షీరోదకన్యాయంబున మెలంగుచున్న జయంత జయపాలురకుఁ గలహము పుట్టింపవలయును (కొంచెమాఁగి) ఇది సాయం సమయమగుటచే విహారార్థమయి వారుద్యానవనమునకు వచ్చియుందురు. నేనేఁగి, యేవిధముగానయిని రాజకుమారుని మనసుం ద్రిప్పవలయును. పోయెదఁగాక. తెర వ్రాలును. (నిష్క్రమించును)

రెండవరంగము—ఉద్యానవనము.

ప్రవేశము—జయంతుఁడు, జయపాలుడు.

జయం—జయపాలా! లోకములో "మిత్రుని" బోలిన ఘనతర పదార్థము వేరొండు లేదుగదా!

సీ. సంపదాసికంబు సంతరిల్లినఁగదా
బందుగుల్ ప్రీతితో వత్తురెపుడు
జీతబత్తెములను జెల్లించు నప్పుడే
భృత్యులు శ్రద్ధ నే వింతురెపుడు
భార్య కాఁగోరెడు వస్తుసంచయ మిచ్చు
నప్పుడే ప్రేమించి యాదరించు
కొమరుండు యోగ్యుఁడై కోర్కెలు నెఱవేర్చు
కాలానఁ దలిదండ్రి లేలుచుండ్రిఁ

గీ. గాసిబొందు మిత్రుఁ గని ప్రేమతోడ గారవించు
విపత్తులను బాపుచు ప్రేమ నిండు
కష్టసుఖముల సగపాలుఁ గాంచి మనుజు
డెప్పుడు నీడవోలె నడచు తిరుగునాఁడు.

జయ—వెయ్యేండ్లా! నీవు చెప్పినచొప్పున స్నేహితుఁడు మిత్రుఁడు ఆప్తులకంటె నధికుఁడే యనఁదగును. సన్మిత్రుఁ డెల్లవేళలయందుఁ దన చెలిమిఁ గాంక్షించినవాని క్షేమమునే కోరును. లోకమునందుఁ దల్లిదండ్రులు లేకున్న బ్రతుకవచ్చును. బంధుగులు లేకున్నఁ బ్రొద్దుఁ బుచ్చవచ్చును! చుట్టపక్కములు లేకున్న విచారము లేదు. కాని మిత్రుఁడు లేనిచో జీవయాత్ర గడపుట కష్టమగునుసుమీ! సన్మిత్రు లొండొరులు క్షీరోదకన్యాయమునఁ గలసి మెలఁగుటయేగాక, ఒకరి కష్టసుఖముల నొకరు పంచుకొందురు. సమయానుకూలముగ నొకరి కొకరు చేదోడు వాదోడుగా జరింతురు.

జయం—మిత్రుఁడా! మన స్నేహమునుజూచి యోర్వలేనివా రెందరో కలరుసుమీ. ఇదివఱలో ననేకులు మనమిత్రత్వము నెట్లయిన విడదీయవలయునని వివిధప్రయత్నము లొనరించి విఫల మనోరథులైరి.

జయ—చెలికాఁడా! మనము సజ్జనులము. సజ్జనమైత్రి మృద్ఘటమువలె క్షణకాలములో భేదింపఁబడునది కాదు. అయ్యది హేమఘటమువలె బాసిల్లుటయేగాక దినదిన ప్రవర్ధమానమగుచుండును. నేటికి విశేష మేమనగా నీమనస్సు చంచలమైనది పరుల మాటలకుఁ దావీయనివ్వదు. అందుకేననే యెవరెట్లు చెప్పినను మనకుఁ గలహములు పుట్టించి మనలను వేఱుసేయఁ జూచుచున్నను సాగుట లేదు

జయం—జయపాలా! బాల్యమాది నేటివఱకు నొకకంచమునఁ దిని యొక మంచముపఁ బండుకొనుచున్నాము. ఒకక్షణ మొకరి నొకరు విడిచియుండ లేకున్నాముగదా! అట్టిచో మేనులు రెండయ్యెఁ బ్రాణము

కాంతసహకృతిని మనుచున్న మనకు శ్రేయము గల్పించి యెవ్వండు జయమందంగలండు ?

(అంత మోహిని ప్రవేశము)

మోహి—(తనలో) ఇది మంచితరుణము, ఇరువురు నిక్కడనే యున్నారు. నా తళుకుబెళుకులను, ఒయ్యారమును జూపించి యేరీతినైన రాకుమారుని మోహింపఁజేయవలయును. అతండు నావైపుఁ జూచిన ప్పుడు మోహమున మందహాస మొలికించెదను ప్రస్తుతమీ నికుంజపుంజమున గోప్యముగ నిలువఁబడియుందును. (అని పొదరింట దూరును)

జయ—మిత్రుఁడా! ప్రతిదినమువలెఁగాక నేఁడీ యుద్యానవనము మిక్కిలి మనోహరముగా గన్పట్టుచున్నది. గాంచితివా ?

సీ. ఫలపుష్పశోభిత పాదపనికరంబు
నేత్రపర్వముగాఁగ నెగడుచుండె
లలితరసాల పల్లవఖాదనంబున
హాయిగాఁ గోయిలల్ గూయుచుండె
స్వచ్ఛంద జలయుత సారకాసార మ
ధ్యంబున గాయంచ లమరియుండె
పురులు విప్పిన బర్హి పరమాద్భుతంబుగ
నృత్యంబు సేయుచు నీటుఁజూపె

గీ. అల్ల నల్లన వీచెడి పిల్లగాలు
లుల్లమునకు సుఖంబు ఘటిల్లఁజేయ
వర్ణనాతీత సౌందర్య భరితమయిన
వనము రమణీయమైయొప్పె వరసఖుండ !

జయపా—సంగడీఁడా! వనరమణీయతకుఁ దోడు ప్రకృతి సౌందర్యము నమరియుంటచే మన కాహ్లాద సంధాయకమగుచున్నది. (పొదరింటికివైపుఁ జూచి, ఆశ్చర్యముతో) ఆఁ! మిత్రమా [illegible]మది ? చూచితివా ? చూచితివా ?

జయ — ఏమది ?

జయపాలుడు — చూడుము. చూడుము. (అని పోదరింటనున్న మోహిని చూపుచు) నీలమేఘములమధ్యఁ దళుక్కుమను మెఱపుదీగవలె [illegible] నానుకొని నిలువఁబడియున్న యా కాంతామణి నెఱుంగుదువా ? ఆహా ! యేమి సౌందర్యము ! అద్వితీయము ! అపూర్వము ! [illegible] లావణ్యామూర్తి నెట్లు సృజించెనో !

మోహిని — (తనలో) పిట్ట వలలోఁ బడినది. నోఁచినవాఁడు. (చిఱునవ్వు నవ్వి) క్రీగంటిచూపులను తూపులను బఱపి వీనిని సమ్మోహనము సేసెదను. (చూచుచుండును)

జయ — (చూచి తనలో) ఈ పాపమునకు వేశ్య యిటు కెందులకు వచ్చినదో కదా ! (ప్రకా) చెలికాఁడా ! నీవ్విట్టులనటు వ్రీసరించఁజేతు వేల ? [illegible] త్తిచూచుట మానసంబు బోలిన యుక్తము [illegible] కాదే ?

జయం — (నవ్వుచు) జయపాలా ! అట్లంటివేమి ? ఆ మోహాంగి [illegible] రెండుకన్నులుఁ జాలకున్నవి చూడుము.

సీ. కొమ్మగాదది బంగారు బొమ్మగాని
కలికిగాదామె మదనుచే జిలుగగాని
మోహినిగాదది యందంపు దీవిగాని
[illegible] గాదామె తీరుఁజెప్పు !

సీ. పదియారు కళలచే భాసిల్లు చంద్రుని
బరిహాసించును గాదె సుందర మోము
బాగుగావిచ్చిన పద్మదళంబులఁ
బోలియున్న కావె ? మురుగుదు కనులు
[illegible] గలిఁ గడు నల్లనై యుండి
కాలుచున్నవి గాదె కాంత కురులు

పసిఁడి బంగారు బొమ్మ వీనిఁ గేలి సేయుచున్

[illegible]

గీ. బాపురే! ధాత తనకున్న ప్రతిభఁ జూపఁ
పోయుగను దెచ్చి రూపును శోభనోన్నతి
వనిత సృజియింపనోపునా నను నిట్లు
గాసియొనరించు నీ రీతిఁ గాంచఁ గనె?

జయ.—(స్వగత) ఈతఁ డెవఁడో యొక [illegible] [illegible] పురుష వేషధారణముచే [illegible] నీ నేత్రయొక్క కృత్రిమాకృతి కన్పడుచున్నది.

జయం.—మిత్రుఁడా! ఆహా! నా జన్మము తరించినది

జయ.—ఎందువలన?

జయం.—ఇంక నేమున్నది? అల్లంత దూరమున అసామాన్య [illegible] మందస్మిత సుందర వదనారవిందయై మాటిమాటికిఁ దన సోగకన్నుల చూపులచే నన్నాదరించుచున్నది.

జయ.—(తనలో) ఆహా! నా మిత్రుఁ డెంతటి యవివేకముగను హృదయమునఁ దానొందుచున్నాఁడు! ఈ వాఁడు వేశ్య [illegible] నం జేల ప్రత్యక్షమయినదో గదా! కొంపమునిఁగి [illegible] దగుల్కొనెడుఁగదా! మాటఁ ద్రోసివేసి చూచెదగా నప్రియము న్నది. వీనికి ఆమె సంగతి తెలియఁగఁజేసిన మేలగున నిశ్చయించెదను (ప్రకా) మిత్రుఁడా! ఆసుందరి యెవ్వతెయో గ్రహించితివా?

జయం.—(ఆతురముతో) చెప్పుము ఆమె యెవ్వతెయో నే నెఱుంగను. చెప్పుము!

జయ.—ఈయూరఁగల వేశ్యలలో నొకతె. అనుదినముఁ దన కృత్రిమ వేషధారణముచే విటుల నాకర్షించి తుచ్ఛముగ జీవించు చున్న నీచురాలు. పనుపుగూటికి [illegible] చున్న పాపాత్మురాలు

జయం—(ఆమెం దేఱిపాఱఁజూచుచు) ఏమీ? జయపాలా! వేశ్యయా? నిజముగ వేశ్యయేనా?

జయ—ఆ వేశ్యయే, సందేహము లేదు నేను బాగుగా నెఱుఁగుదును

జయం—మిత్రుఁడా! నేనిఁక జితశక్తుఁడను. నా సంకోచము మారమయినది. పతివ్రత కామె యే యుత్తమకులజురాలో యని భావించి నా కెట్లు లభించునా యని యోజించుచున్నాను.

జయ—(నాలుకఁ గఱచుకొనుచు) అన్నన్నా! ఎంత యకార్యారంభమునకుఁ గడంగితివి! స్నేహితుఁడా! పరకాంతలను బ్రాజ్ఞుఁ డభిలషింపదగునా?

జయం—జయపాలా! ఈ కాంతామణిని గాంచినది మొదలు నేను మోహావేశుఁడ నయితిని నా హృదయమునఁ గోరిక లీరికలెత్తు చున్నవి. ఏగతినైన నీ మెను బొంది సుఖింపఁ గోరుచున్నాను. పరకాంత యనుచున్నావు వేశ్య పరకాంత యెట్లగును?

జయ—భార్యదక్క దక్కుంగల సతులెల్లరు బురుషునకుఁ బరకాంతలే యగుదురు.

జయం—మిత్రుఁడా! నీ వెన్ని చెప్పినను నేనీ యన్నులమిన్నను గూడవలయును.

జయ—రాకుమారా! ఉత్తమక్షత్రియవంశ సంజాతుండవు. సద్గుణగరిష్ఠుఁడవు నగు నీ కే యిట్టిబుద్ధి పుట్టిన నే నేమనఁగలవాఁడను? వేశ్య యనఁగా నీ వేమనుకొనుచున్నావు?

సీ. విటుల ద్రవ్యంబును బీల్చి వేసెడు గొప్ప
వింతయంత్రము సుమీ. వేశ్యకాంత!
మానమున్ దూలించి ప్రాణముల్ హరియించు
విషపూరితాసియా వేశ్యకాంత!
రాగంబు ప్రకటించి రోగముల్ దయసేయు
భీకరశక్తియే వేశ్యకాంత!

కల్ల ప్రేమను జూపి యిల్లు గుల్లగఁ జేయు
విగతసత్కార్యతా వేశ్యకాంత!

సీ. గౌరవాగౌరవంబులఁ గాంచలేని
న్యాయమన్యాయ మనునది యరయలేని
మంచిచెడుగుల గమనించి మసలలేని
పిల్లికూనయె యగుఁజుమీ వేశ్యకాంత!

నెయ్యుఁడా! లోకమునం దేదయిన వాంఛనీయము గావచ్చును కాని వేశ్యాసంపర్కము మాత్రము గాదు. ఏలనందువా! వేట కాని యురులలో దగుల్కొనిన పక్షివలెఁ వేశ్యాలోలుండయిన పురుషుండు సహితము విముక్తిం బడయఁజాలఁడు. ఆస్తులం గోలుపోయి పేరుప్రతిష్టలను మచ్చపెట్టుకొని సుఖజాడ్యహతుండై యట్టివాఁడు తుదకు నశించును. వేశ్యల చిఱునవ్వులకు మురిసి వారి యొయ్యారమునకు నేలకు వేలు గురిపించి, వారి శయ్యాగారములకు, నక్కటక్కలకు, వింతవాక్కులకు, తళుకుబెళుకులకు మోసపోయి తమ సర్వస్వముం గోల్పోయిన వారి నెందఱినో మనము చూచుచున్నాము. ప్రళయకాలోద్భూత నిర్ఘాతము మీఁదపడినను సైచుకొనవచ్చును. ప్రజ్వలితాగ్నిజ్వాలలం జొచ్చి సురక్షితముగా బయటికి రావచ్చును. కాని, వేశ్యాగృహంబు చూచిన పిమ్మటఁ క్షేమముగ దిరిగివచ్చుట యసంభవము

జయం — మిత్రుఁడా! పుష్పలతికాకోమలసదృశగాత్రి యగు నీ మోహనాంగిని విడుచుట యెట్లు?

జయ — జయంతా! వేశ్యల కృత్రిమసౌందర్యముం జూచి నిన్నుఁ బోలిన ధీరసంపన్నులు వంచితులు కాఁగూడదు. తేనెపూసిన కత్తియు మేకవన్నెం దాల్చిన బెబ్బులియు పాలతో గూడిన విషభాండమునగు వేశ్యతోడి చెలిమి నీ కేల? పోనిమ్ము. ఆ ప్రసంగ మెత్తకుము.

మోహి — (తనలో) నా సౌందర్యము అయస్కాంత మినుము నాకర్షించునట్లు వీని హృదయమును జూఱఁగొన్నదనుట నిక్కము

పం దేహము లేదు. ఇదే సమయము. చిన్న తంత్రముం బన్ని మిత్రభేదముం గల్పించెదను. ప్రక్కకుదిరిగి జయపాలునకు సైగఁ జేయును)

జయం—జయపాలా! అదే నిన్ను రమ్మని కాబోలును నా యన్నులమిన్న సైగఁ జేయుచున్నది.

జయ—ఆ కులటకును నాకును సంబంధమేమి? నాతో నామెకుఁగల రాచకార్య మేమున్నది?

జయం—మిత్రుఁడా! అట్లుగాదు. ఎందులకుఁ బిలుచుచున్నదో పోయిరమ్ము. విషయమును దెలిసికొనుము.

జయ—అట్లనఁ బోయివచ్చెదను. (వేశ్యకడ కేగును)

మోహి—అయ్యా! ఇటురండు. నేను మీకొక ప్రధానాంశమును జెప్పవలసియున్నది

జయ—చెప్పుము.

మోహి—ఏమున్నది! "వడ్లగింజలో బియ్యపుగింజ"—అంతే నేను చెప్పునది.

జయ—ఛీ! దుష్టురాలా! నా యనుంగుసఖునికడనున్న నాకీ వార్తఁ జెప్పుటకా సైగఁజేసి నన్ను రప్పించితివి (పోయి జయంతుని సమీపించుచున్నాడు)

మోహి—పల్లెపట్టణములను దగులఁబెట్టుటకొక నిప్పురవ్వ చాలును. కోట్లకొలది ప్రజలను నాశనము చేయుటకొక శతఘ్ని సరిపడును. అన్యోన్యానురాగపాశబద్ధులగు నీ స్నేహితులకు విభేదముం గల్పించుటకీ పలుకొక్కటి చాలును నేనింక సఫలమనోరథసిద్ధిం బడసినట్లె తలంపనగును. నిశ్చింతగా బోయెదను. అచిరకాలములోనే మహారాజునకు ఈవేశ్యాసామర్థ్యము విదితము కాగలదు. (నిష్క్రమించును)

జయం—సఖుఁడా! ఆమె నీకుఁ దెలియఁజేసిన విషయమేది?

జయ—(నవ్వుచు) ఏమున్నది! పాడుముండ! పులిమీసములతో నూయలలూగఁ దలంచినట్లు నన్నే వంచింపఁ గడంగినది.

జయం—(తనలో) అహో! ఈతఁడు నావగ్గఱ నెట్లుబొంకు చున్నాఁడు! ఆమెకును వీనికిని సంబంధమేదియో యుండితీరును లేకున్న సాహసించి యెందులకు సైగఁజేయును? (ప్రకా) ఓ జయా! నిన్న దన చెంతకుఁ బిలిచి నీతో నేమియుఁ జెప్పనేలేదా?

జయ—చెప్పకేమి! "వడ్లగింజలో బియ్యపుగింజ" అన్నది.

జయం—ఏమేమి! ఆసామెతనే చెప్పుటకా నిన్నుఁ బిలిచినది? వేఱేమియుఁ జెప్పలేదా?

జయ—చెలికాఁడా! నాయందు నీకు విశ్వాసములేదా? నేను నీకడ బొంకుదునా? ఎన్నఁడయినఁ బొంకితినా? ఆమాటముందఱ నాకంతి కంటె నధికముగ నేమియుఁ జెప్పలేదు

జయం—చాలుచాలు నూరకొనుము. ఆఁడుది బొంకిన గోడపెట్టినట్లుండును కాని మగవాఁడు బొంకిన దడికట్టినట్లుండును.

జయ—నెయ్యుఁడా! నేనసత్య మాడితినని శంకించుచున్నావా?

జయం—(కోపముతో) నన్నిఁకఁ "నెయ్యుఁడా!" యని సంబోధింపకుము నీకును నాకునుగల చెలిమి నేటితో జెల్లిపోయినది దుర్మార్గుఁడా! ఆ నవమోహనాంగిని నేను గామించి యా సంగతి నీతో జెప్పగా ధర్మోపన్యాస మొనరించితివికదా! నీవు చెలిమి సేయుచున్న కాంతయని నాకుఁ జెప్పలేక నామనసుం ద్రిప్పుటకెన్ని బుద్ధులు, సుద్దులు, ధర్మములు, న్యాయములు వెలిగ్రక్కితివా? వేశ్య కపట చిత్తయంటివి గాని, నిజమునకు నీవే కపటచిత్తుఁడవు. అక్కటా! నేటి దినమువఱకు నేను నీయెడఁ జూపిన నిష్కళంకమగు ప్రేమ బూడిదం బోసిన పన్నీరువలె వ్యర్థమైనది. ఛీ! పొమ్ము. నీవునాకిఁక స్నేహితుఁడవుగావు.

జయ—(విచారముతో) అన్నన్నా! ఏమిది? జయంతా! నీవు జయంతుఁడవేనా? ప్రాణములొండు మేనులు వేరయ్యు ననునట్లు పుట్టినదాది యింతవఱకుఁ గలసిమెలసి చరించుచున్నాము. నా స్వభావము నీ వెఱుంగనిదా?

సీ. కండకండలుగాఁగ ఖండించినను మేను
బొంకులాడుదునన్న భ్రాంతి వదలి
అగ్నికుండములోన నాహుతిఁ జేసినన్
వంచింతునే నిన్నుఁ బ్రాణసఖుఁడ
పాడు నోటిని నను బడిఁ ద్రోసినను సరే
కులటయౌ వేశ్యను గూడఁగలనె
గహనసీమను జొచ్చి కడగండ్ల పాలైన
నినువీడి క్షణమైన మనుదునొక్కొ!

గీ. అక్కటా! యేల నీకీతి నాపై కినుక
ఎఱుఁగవే నన్ను? తులువనే? యేమి చెప్పుదు?
ప్రాణములు పోయినను గాని మహితసుగుణ
సంపదఁ ద్యజింపనోర్వను సఖుఁడ నేను!

బయం — (కోపముతో) చాలుచాలు నీమాటలు ... యను ధూర్తలక్షణమ్మును సూక్తిసిరుల సార్థకత్వనటి నీ వినయములు— నీ కల్ల నెయ్యములు— నాకింక బనికిరావు అకటా! నేనెంత అమాయకుండను! ఎంతటి బుద్ధిహీనుడను! నన్ను నమ్మి నీ నా సర్వస్వమని భావించి కుడుచునప్పుడు కూర్చుండునప్పుడు, నడచునప్పుడు పరుండునప్పుడు వేయేల? సర్వకాల సర్వావస్థలయందు నిన్నే ఛాయ నొల్లక తోడు నీడనై సంచరించితిని. అందులకుఁ దగిన శాస్తిని జేసితివి నిన్ననవలసిన పని యేమున్నది? నా బుద్ధిమాంద్యమే నన్నీ గతికిఁ దెచ్చినది.

చ. కటకట! నీదు నెయ్యమునఁ గాసిలినాఁడను; మాటలేల? నీ
వెటుఁజనబోయెదో చనుము వీడితి నీదగు మైత్రిఁ బూర్తిగాఁ
బటుతరమైన ప్రేమమునఁ బ్రాణముకంటెను మిన్నఁ జూడగా
కుటిలుఁడ! ఇట్లు చేసితివి గోముఖధారణమన్న బెబ్బులీ!

జయ — (కన్నీరు గార్చుచు) మిత్రుఁడా! నేను చేసిన దోసమేమున్నది? పరిశుద్ధహృదయుండ నగు నాపై నీకింత యాగ్రహమేల కలుగవలయును?

జయం—ఛీ! దుర్మతీ! ఇంకను నన్ను వంచింప నెంచుచున్నావా? ఒకసారి పడినగోతిలో మఱియొకతూరి పడునంతటి బుద్ధిహీనునిగా భావించుచున్నావా? ఆ వేశ్యతో నేనిదియో మంతనములాడి నే నడుగగా నసత్యములాడితివి. నాకుఁ జెప్పుట కిష్టము లేదనిగాని, ఆ వార్త చెప్పరాదనిగాని నాకు దెలుపరాదా? మత్తిల్లి ప్రేలిన త్రాగుబోతువలె నేమో యున్నవని యేమో చెప్పిన విశ్వసించుటకు నేను వెఱ్ఱి ననుకొంటివా?

జయ—(కన్నీరు గార్చుచు) హా! దైవమా! ఇప్పుడు నాకేమి కర్తవ్యము? ప్రాణాధికమగు మైత్రికి భంగము వాటిల్లఁ జేసితివికదా! నేను నీకు మొదలఁ గావించిన అపరాధమేమి? నేఁటి కిరువది సంవత్సరములనుండి తన నీడవలెఁ జరించుచున్న నాతఁడెఱుంగఁడా! హా! దుర్మతీ! మోహిని! ఎంత చేసితివే? పరిచయమునైన లేని నన్ను బిలిచి తనకేమియుఁ జెప్పక నీరీతి నన్ను వంచింతువా? మా యిరువురి స్నేహలతలఁ దెగగొట్టుట కుదయించిన విషపూరితఖడ్గమువా నీవు! పాపి! నాప్రాణసఖునకును నాకును విభేదముల గల్పించితివిగదా! ఆతఁడు నేనెంత బోధించినను వినక తుచ్ఛురాలవగు నీవేమియో చెప్పితివని తలంచి పొరబడుచున్నాఁడుగదా! ఇంతకు నిన్ననవలసిన దేమున్నది? ఇదియంతయుఁ గాలవైపరీత్యము అహో! కాలమా! నీ వెంతకైనను దగుదువుగదా! ఫలపుష్పశోభితంబగు వృక్షమును మచ్చునకొక్క యాకయిన లేని మోడుగా జేయగలవు మోడును ఫలపుష్పశోభితమగు వృక్షరాజముగ నొనరింపగలవు జంభారి వైభవముం గేలి సేయు భాగ్యముతో దులదూగు కుబేర సన్నిభుని దినుటకన్నము, కట్టగుడ్డయు లేక తిరిపెమెత్తుకొని ప్రొద్దుగడపు మందభాగ్యునిగా నొనరింపఁ గలవు. చిప్పచేతం బుచ్చుకొని పొట్టకూటికి యాచించుకొను నిఱుపేదను సర్వసర్వంసహా ధురావహుండగు సార్వభౌమునిగా నొనరింతువు పరమ నిష్ఠాగరిష్ఠుఁడగు మునిచంద్రుని విషయలంపటునిగా నొనరింతువు విషయలంపటుని విరాగిం జేతువు నీ లీల లద్భుతములు పదివిముషముల

క్రిందట బాల్యసఖులుగా నున్న మాకు వైరముం గల్పించితివి నీవు తలంచినచో జేయలేనిదేమున్నది? ఈదినమున శత్రువులయిన వారిని వేవు మిత్రులుగా జేయుదువు నీశక్తి యద్వితీయము! అనంతము! అమేయము! సంఘములో, పరిపాలనములో, మతములో వేయేల? ప్రపంచమునం దెందయిన కేవిధమయిన మార్పుకలిగినను నీమూలము ననేగదా! (కొంచెమాగి) ఇవుడేదిగతి? సత్యము నీతఁడు విశ్వసింపఁ జాలకున్నాడు పలువిధముల దూషించుచున్నాఁడు వీనిని బాసి నే నెట్టు లుండఁగలను? కానిమ్ము! అవశ్యమను భోక్తవ్యం కృతం కర్మ శుభాశుభమ్మను సూక్తి ననుసరించి రానున్న వాని ననుభవింపక తప్పదు గదా; నామనశ్శుద్ధి నీతని క్లెరింగించెదను. (ప్రకా) మిత్రుఁడా! రాకుమారా! ఎన్నఁడు లేని వైర్యము నేఁడు నీకేల కలుగవలయును? పంచభూతములు వినుచుండఁగా నేను చెప్పుచున్నాను వినుము.

సీ. ధవువీర్యము వహించి నవమాసములు మోసి
కని పెంచినట్టి నా జననియాన!
పుట్టు వుదయచేసి పోషించుచున్నట్టి
సకల సద్గుణుఁడైన జనకునాన!
ఆపదల్ రాకుండ నత్యంతమగు ప్రేమ
బాలించుచున్న యీ దైవమునియాన!
చిన్ననాటను గోలె స్నేహభావంబున
వదలకయున్న నీ పాదమాన!

గీ. హితుఁడ! నమ్ముము నామాట సిద్ధమతిని
సేవచించిన దంతయు నిక్కువంబు
కల్లలాడితినేని నేఁ గలుమమంట
ఘోరనరక బాధలఁబొంది కుంగువాఁడా!

(అని వాని పాదములపైఁబడును)

జయం — ఛీ! పొమ్ము దుష్టుఁడా! నీముఖముం జూచినఁ బంచ మహాపాతకములు మూడును. (దూరముగఁబోయి) అక్కటా! ఈ

నన్నొకని స్నేహపాశమునఁ గట్టువడి నేఁటివఱకు నాయిల్లాలినింగూడఁ బెండ్లాడలేదు. వివాహమై మూఁడేండ్లు గడచినవి. నేనిప్పుడే మా యింటికి నా గృహంబునకేగి మద్వియోగ పరితాపమున గుందుచున్న ప్రియురాలిని సంతసపెట్టెదను. (నిష్క్రమించును)

జయపాలుడు—అహా! నా మిత్రుఁడు పుట్టినదాది నిరువది సంవత్సరముల నుండి నైజమువలెఁ జేదోడువాదోడుగా జరించిన మిత్రుఁడు నన్ను కొనియాడుచుండిన మనస్సాక్షి మిత్రుఁడు నన్నుఁ దన ప్రాణసమానునిగా నెక్కుడుగ భావించు మిత్రుఁడు అక్కటా! నన్నుఁ విడిచి పోయినాఁడు. తల్లిదండ్రులు నా చెలిమిని మానుమని నిర్బంధించి నను నా యిల్లుని చూడఁ జేనాఁడు తుచ్ఛగాఁడు నొక వేశ్యమూలమున నన్నుఁ దృణీకరించినాఁడు. అయ్యో యిఁక నాకేదిదిక్కు? ఏదిగతి? లోకములో నింతవఱకు పరస్పరానురాగపాశ బద్ధులమైయున్న మేమిప్పుడు వియోగమును బొంది బ్రతుకఁగలము? హా! దైవమా! నేను నా మిత్రుండగు నీ రాకొమారుని అతిగాఢముగఁ బ్రేమించితిని అతని నెడబాసియుండుట దుష్కరము ఇపుడు నాకేమి కర్తవ్యమును బోధింపుము (ఆలోచనమభినయించి) కర్తవ్యమునకేమున్నది? ఈ వస్త్రములను తీసివేసి సన్యాసివేషమును స్వీకరించి నా మిత్రునకుఁ దెలియకుండ నేనును వాని మామగారు పాలించు పట్టణముం జేరెదను ఎవ్వేళనయిన నేవిధముననైన నాతని దివ్యముఖారవింద సందర్శనభాగ్యము పడయుట కట్లు చేయుటయే యుక్తమని నాకు దోఁచుచున్నది. ఇఁకఁ దడయనేల? నేనిప్పుడే గృహంబునకేగి యీ వస్త్రములుఁ ద్యజించి, యెరు తెలుంగకుండఁ గాషాయవస్త్రములను ధరించి జయంతు ననుసరింతును.

తెరవ్రాలును. (నిష్క్రమించును)



జయంతజయపాలము

ద్వితీయాంకము

ప్రథమరంగము—అంతఃపురము. (ప్రవేశము—ప్రభావతి)

ప్రభా—(తనలో) ఆహా! మోహ మెంత చెడ్డగుణము? కులగౌరవములనుగాని, న్యాయాధికతలనుగాని, పేరుప్రతిష్ఠలనుగాని, యుక్తాయుక్తములనుగాని గణింపఁ జేయనీయదుగదా!

సీ. సద్వంశజాతుఁడౌ సార్వభౌముఁడు దాను
కులటయౌ కాంతను గోరుటకును
అంతఃపురంబుల నావాసముండెడి
స్త్రీలు భృత్యులతోడఁ జేరుటకును
పతిభక్తిఁ బోద్రోసి పాపభీతిని మాని
యతివ లన్యులపొందు నరయుటకును
అగ్నిసాక్షిఁగ గొన్న యాలిని గాదని
వేశ్యవాకిండ్లకు వెడలుటకును

గీ. ఔర! మోహమే కద ముఖ్య కారణంబు
అవని మోహాంధు లగువారు న్యాయమనరు
ధర్మ మెఱుఁగరు, నీతిని దప్పఁజూతు
రింతయేల? సేతురు చెడ్డ లెన్నియేని!

ఇందులకు నావృత్తమే నిదర్శనము పాంచాల పురాధి నాథునకు బుత్రికనై పుట్టితిని. రూపజితమారుఁడు, సద్గుణ సంపన్నుఁడు,

శౌర్య ధైర్య స్థైర్య సాహసోదారుఁడు నగు జయపాలుని బెండ్లియాడి తిని అయిననేమి? మోహావేశమునఁ గన్నుమిన్నుఁగానక ఆ మేదరివానికి స్వాధీనురాల నయితిని. రాక రాక వివాహమయిన మూఁడేండ్ల నాటికి మన్నాథుఁడు వచ్చినాఁడు వీని బారినుండి తప్పించుకొని మేదరి వెంకనియొద్ద కెట్లు వెళ్ళుట? ఒక్కపూటకు వెళ్లకున్న నించిపోయిన దేమని నేనుపేక్ష చేసితినేని యాతఁడు సాధారణముగ నూరుకొనఁడు. మామూలుకంటె నించుకసే పాలస్యము చేసినందులకే అనేక పర్యాయములు నన్నాతఁడు వెదురుబద్దతో తొడలపై జనుకఁగొట్టినాఁడు. (ఆకసమునంకఁ జూచి) అహుగో! చంద్రుఁ డప్పుడే గగనతలమునఁ బ్రసన్నవదనముతో భాసిల్లుచున్నాఁడు. నేను శయనాగారముం జొచ్చి నాథుని నిద్రపుచ్చి పిమ్మట యథాప్రకారముపోయి వెంకని యంకతల మలంకరించెదను. (నిష్క్రమించును.)

రెండవరంగము—సౌధప్రాంగణము.

ప్రవేశము—సన్యాసి వేషధారియగు జయపాలుఁడు

జయ—(తనలో) ఆహా! జయంతా! తుద కవిశ్వాసమువలన నాకిట్టి యవస్థఁ గల్పించితివా?

ఉ. నెయ్యపుఁడ! నిన్నుఁబాసి యట నిల్వఁగనోపక పట్టుపుట్టముల్
చయ్యన దీసి యీ గతిని సాహసవృత్తిని వేషమూనితిన్
కయ్యముఁ గోరుదీవనుచుఁ గష్టపరంపర లిత్తువంచు నే
నియ్యెడ కేగుదెంతునని యెన్నఁడు దల్పను మానసంబునన్.

ఇ యంతయుఁ బురాకృతకర్మఫలము కాబోలును. కాకున్న యా తుచ్ఛవేశ్య యుద్యానవనమున కేల రావలయును! వచ్చినచో మనకంట నేలపడవలయును? పడినచో నీవేల నామెను మోహింపవలయును? మోహించినచో నే నేల వారింపవలయును? వారించినచో ఆపాదుముండ నన్నెందులకు బిలువవలయును? పిలిచినచో నే నెందులకుఁ బోవలయును? ఇదియంతయు నీశ్వరేచ్ఛ! జయంతా! నీవు నన్ను విడువజూచినను, నేను నిన్ను విడువలేకపోయితినిగదా!

తొందరపడి నీవు నన్నుఁ బాలనాడినను, నేను నిన్ను నిందింప లేదు గదా! నీకో యక్కఱగదా తల్లిదండ్రుల విడిచిపెట్టి రాజ్యమును త్యజించి అటు భార్యనయిన జూడఁబోవక సర్వసుఖంబులకు స్వస్తి చెప్పి, రాజోచితామూల్యభూషణశ్రేణిని మాసబూలిదం జేసికొని, నారబట్టలం గట్టుకొని పోగినై, ఊరు వాడ లేక యిల్లువాకిలి లేక పేరు ప్రతిష్టలు లేక, పొద్దుగడుపు ఫకీరువలె నీ వీథియందుగుమ్మాల నీ రాత్రి వేళ్ళ బుచ్చుచున్నాను. ఆహా! స్నేహమా! నీ వెంతెంత కార్యములను జేయింతువుగదా!

(అప్పుడు దొడ్డిగుమ్మము తలుపుఁ దెరచుకొని ప్రభావతి ప్రవేశము.)

ప్రభా—(తనలో) నాథుఁ డెట్లో యిప్పటికి నిద్రపోయినాడు యిప్పుడు నేను పోవచ్చును. (అని నలుప్రక్కల జూడసాగెను)

జయ—(ఆమెనుగాంచి తనలో) ఆహా! ఏమిది? ఎవ్వరికాంత? రతీదేవిం బోలియున్న యీ సౌందర్యరాసి యీ యర్థరాత్రమున నొంటరిగా బయటి కేగుదెంచుటకుఁ గారణమేమి?

ప్రభా—(తనలో) ఇక్క డెవ్వఁడో యొక సన్యాసిముండా కొడుకు బరుండి నిద్రపోవుచున్నాడు వీనికి నా గొడవ యెందులకు? నేను పోవచ్చును. ఆలస్యమయిన నాతఁ డాగ్రహించును.

(నిష్క్రమించును)

జయ—(ఆశ్చర్యముతో) ఈమె యెవ్వతెయో? కాని అనుమానాస్పద చరితవలె నున్నది. మాటలనుబట్టి చూడఁగా నాథుని నిద్రవుచ్చినదట. పోవకున్న నెవ్వరో ఆగ్రహించునట ఆహా! నేను నిద్రించుచున్నానని తలంచి తన గొడవతో నాకుఁ బనిలేదనుకొని ముందునకు సాగిపోవుచున్నది (పరికించి) ఏమిది? శుద్ధాంతపురములందుఁ జరించుచున్న కాంత యొంటిగా నడుచుచు బెదరుచు, సందేహించుచు సందుగొందులంబడి సాగిపోవుచున్నదే! నేను నామె లోచనములకు గోచరము గాకుండ దూరమున వెంబడించి యామె చర్యం గనిపెట్టవలయును. (నిష్క్రమించును) తెరపడును.

మూఁడవ రంగము—మేదరవీధిలో వెంకని యిల్లు (ప్రవేశము—వెంకఁడు)

వెంక—(తనలో) తెల్లపంచె కట్టుకోని ఆనపాలు బాగా దువ్వుకోని గోరెచ్చనీట తానంసేసి, వెందలకాడే కూడుతిని కూకుంటేని సందా యింకా వొచ్చిందిగాదు రాచసంజ! ఎంతసేపని తాళడం? ఒళ్ళంతా గుల్లుశికిన ట్లుంశికిపోతున్నాది. అందులోకీ యియ్యాల అగ్గిబరాటానాగ తయారయినాను పుత్తిగట్టించుకున్న ముండ వెండొచ్చి "ఎంకుబావా! ఎంకుబావా!! రాసోరువతును నొగ్గేసినాదా కోదా?" అని పెచినించింది సంజా దానికి సందేగం పుట్టకుండా ఒగ్గేసినానే సంజా! సిలకలాటి పెళ్ళాలిని నువ్వుపాలనా మ్మాకోజునాగ అనబగించడానికి! అని నాలుగుముక్కలు పొస్సేసి, సెట్టుకాడికెళ్లి తానొచ్చిన మొగంతో గుప్పుమని కల్లుకంపు కొట్టేటట్టు ముద్దెట్టుకునోసరికి ముండ దాని బాబునా తెలుగదేమో గుమ్మయిపోనాది ఓ! అది అనబగించిన సుకం ఏటని సెప్పను? బావా! ఎంకిబావా!! ఇంకోపాలి ఇంకోపాలి ఎట్టవ్? ముద్దెట్టవా? నాకెట్టవా? పల్లిత్తా, తోపాంచిపతా! ఒగ్గకుండా అది వేసి ఎట్టుకో, నీ మనసు అని సెప్పుకోసిన మేకనోగ అరవడం మొదలెట్టింది. తస్సాదియ్యా! నాకాముండమీద మోజు నోదు సేనంతె పడిపత్తాది ఎలాగ తంటా దీరడం? నాకీరాసోరుచిన్నది సిక్కి మూఁడేళ్లు పొద్దుకావచ్చినాది అప్పన్నుంచి పెంటంటేనే మంట దానికది తంట! నాకు గుమ్మయిన రాజకూతురుండగా అదెందుకు? పోసీ యొల్లే లంజా అని ఒగ్గేదామా ఉంటే యీ దేసం మనచులో పెట్టుకోని యిసీయిన కుండా వోడికేనా సెప్పినా శీకిపోతాది అందుకే నొంగినొంగకుండా మసలుకోత్తున్నాను దానికాడ. గడుసుముండ, మాగష్టముండ, ఏవయితేనేం నాపెబాయతికాడ దిగదుడుపు. దానిముకం సెందర బింబం దీని ముకం మేదరసిబ్బి. అది బంగోరునో గుంతాది. ఈ నంజ జీడిపిక్కనోగుంతాది. అది దేవకన్నిక. ఇది దేవకన్నికకాదు అమ్మోరు అది మాటాడితే కోయిల పాడేసినట్టుంటాది. ఇది మాటాడితే చాకలోళ్ల గాడిద గాండ్రుమన్నట్టుంతాది ఏవయితేనేం? నేనదలోట్టవా

తున్ని. రానబొట్టిని లంకించుకొన్న కాణ్ణుంచి కలాపోల్లకి పెద్దనయేను జరీకండువాలు కడుతున్నాను. మూడుపూట్లా ముంజేతుకల్లు తాగుతున్నాను. నామీఁది మనచొక్కానోక ముండ మూడేసులయినా మొగుడు కాడి కెల్లసంతాడి. మొగ్గంటే ఇలాగుండాలి. అద్దిసేమ, అదీమోజు ఆ మొదవమొగుడు ఉత్తంతే కట్టేసి పారిసిపోనోడు గాని అనబగనో? అది నోసుకోందే! మేదరపిల్ల మొంకిరాజు దానికి వలపుమొగుడుగందా! ఇంకారాదేం? మసకిందాయేటి నామాట మరిసిపోయి! రాగానే పచ్చ సేల్లబద్ద తీసి మొహన్నమీద సేతికొద్ది యేస్తాను. "లంజా! ఎందుకే జాలం సేసినా" అని

[అప్పుడు పరిభాషిణి ప్రవేశము

పరిభా—(తనలో) భర్త వచ్చుటచే నాలస్యమయినది ఈతఁడు ముక్కోపి నన్నేమనునో?

(అప్పుడు జయపాలుఁడు ప్రవేశము)

జయ—(తనలో) ఆహా! నా అనుమానము సత్యమే కావచ్చును లేకున్న నుత్తమకుల సంజాతయగు నీయువతి యిట్టి నిశీధసమయమున నీ మేదరివాని కడ కేల వచ్చును. అతఁడున్నాఁడే కాఁబోలును ఈమెకు సరసుఁడు. కొత్తబట్టలను గట్టుకొని, పుష్పాలను ముడుచుకొని యట నిప్పు లంగ్రక్కుచున్న కన్నులతో యమకింకరునివలె నున్నాఁడు ఆహా భగవంతుఁడా! ఎట్టి వరసమును బ్రదర్శింపఁ జేయుచున్నావు? నేను వారికిఁ గనఁబడకుండ నీచాటున దాగి సంభాషణాదికముల వలన వారెవ్వరో తెలిసికొనియెదను. (అట్లు చేయును)

వెంక—ఓసిలంజా! రంగులిలంజా! ఇంతపొద్దు కూకేదాక యేటిసేత్తున్నావే! పెందలకాడే వత్తానని సంచకాణ్ణుంచి కాసుకూకుంటానుగందా? నీకోపాలి బుద్ది సిప్పితేగాని నువ్వీ జాలం మానవు

(అని చేతిబెత్తముతోఁ గొట్టును)

పరిభా—బావా! వెంకుబావా! కొట్టకుము. నీ పాదములకు మ్రొక్కెదను కొట్టకు.

వెంక—నీకేటి పోనాదే టక్కుతూ, తారుతూ, నిక్కుతూ, సీలుతూ మెప్పుడో అద్దరాతిరికాడ వత్తానంటే వోడు కాసుక్కూకుంటడనుకున్నావ్ ? (వెదురుబద్దనుబారవేసి) మూమూలేలకే రాకపో తేం మూలాంచినే నెంతయూతన యనబగించేను.

ప్రిభా—నేను సరిగా సమయమునకు వచ్చియుండెడిదాననే.

వెంక—మరెందుకొచ్చినోవుకాదు ? వోడు అడ్డగించాడు

ప్రిభా—నాభర్త నేఁడు వచ్చినాఁడు. వివాహమయిన మూఁడేండ్లనుండియు రాలేదు ఈదినమున వచ్చినాఁడు. అతఁడు నిద్రించిన పిమ్మట వచ్చితిని.

జయ—(విషాదాశ్చర్యముతో) హా జయంతా ?

వెంక—నీకిద్దరితోటి తగులాటకం మెలాకుదురుతాది. సన్నే నావొగ్గి ఆమొదవనేనా వొగ్గి.

జయ—(చెవులుమూసికొని) శ్రీహరి !

ప్రిభా—(ఇంచుక సేపు ఆలోచన మభినయించును)

వెంక—ప్రిభావతిమీఁద జేయివయిచి) ఏటా తనువు కేం నాకు సెప్పురాన్దా ?

ప్రిభా—బావా !

వెంక—(ఉత్సాహముతో) అదిగది నెక్క ? అదిగది వరచ ? అనోక పిలిచేనంతే, నామన సులానఁ మయిపోతాది (కౌఁగిలించును) సెప్పు సెప్పు.

ప్రిభా—నాభర్తని గడఁదేర్తును.

వెంక—ఓలమ్మో కొంపలు కూలిపోవా !

ప్రిభా—నీ కేమియు భయములేదు నీ కత్తిని మాత్రము నా కిమ్ము ఆలస్యము చేయకుము. అతఁ డిప్పుడు గాఢనిద్రా పరవశుఁడై యున్నాఁడు ఇదే సమయము నేనేఁగి యాపని కానిచ్చితినా యిఁక మనసుఖమున కాటంకముండదు మనలను వేరుచేయువా రెవ్వరుండరు. లేకున్న నన్నాతఁడు పుట్టింటనుండనీయఁడు.

వెం—ఓలబాబో! సెబా! సెబా! సిన్నాడు తీసుకపోతే ఎలాగు? నిన్నిడిసి నేను నన్నిడిసి నువ్వు ఉండగలఁవా?

ప్రభా—అందులచే నామాట వినుము. సందేహింపక నీ మేదర కత్తిని నాకిమ్ము ఒక్క వేటునకు వాని తలం తెగవేసెదను.

జయ—హా దుర్మతీ! చండాలినీ? పాపాత్మురాలా! హంతకీ! ఎంతటి సాహసమునకుఁ దలచుకొనుచున్నావు? కానిమ్ము ఈజయపాలుఁడు నీకుఁ దగిన ప్రతీకారము చేయగలఁడు

ప్రభా—బావా! వెంకుబావా!

వెంక—(ఆమెను ముద్దిడుకొనుచు) అదిగది నెక్క! అదిగందీ వరచ! అలాగ పిలిసినావంతె నానవొళ్లు పులకరిత్తాది సెప్పు సెప్పు.

ప్రభా—బావ! నేనిక్కడఁ దడయరాదు వెంటనే పోవుట మంచిది. అతఁడు నిద్రనుండి మేల్కొన్నఁ గార్యము చెడును.

వెంక—కూంత నిదానించు నామీద మోజొగ్గనోక, కత్తెట్టి కెల్లి నిచ్చ్యాపంనాగున్న అడిపికి తీసినావా? పెమాదం కొంపతీసి నీతండ్రిగ్గాని, అన్నగ్గాని తెలిచిందంటే, మొదలకే వొత్తాది మోసం యిప్పుడేదో సాటునా, మాటునా, సూసీ, సూడకుండా నన్ను నువ్వు, నిన్ను నేను ముద్దెట్టుకొని కౌగలించుకొని సుకం అనుబగిత్తున్నామూ? ఇది సెడిపోకుండా సూసుకో.

ప్రభా—ఏమియుఁ జెడిపోదు. ప్రమాదము లేకుండఁ జేయుటచే నేనీపని సేయఁ దలఁచుచున్నాను. తండ్రికిఁ గానిఁ అన్నగారికిఁ గాని నామీఁద నణుమాత్రం యనుమాన ముండదు.

వెంక—అయితే యింకే? యింతేం? నాకంతకంటె యెక్కువేటి కావాలి? ఒవరు వచ్చినా సరే! ఒవ్వరూవుట్టినా సరే! ఇంటున్నావా బెబా!

ప్రభా—చెప్పు బావా! చెప్పు.

వెంక - అదిగదీ నెక్క యిరు ఒవ్వరేఁవయినసరే! నువ్వు నా

మీద నీకిక న్నెయ్యకుండా ఉంటే ఆపేపదేలు రా కొంతసేపు ఉండి కత్తి నూరిత్తాను పట్టుకోని యెలుదువుగాని

(అంత నిరువురు లోనికి నిష్క్రమింతురు)

జయ — (ముందునకువచ్చి) హా ! చండాలినీ! ఎంతటి దుష్కార్యమున కారంభించుచున్నావు పతిలేని సమయమందు జారిణివై చరించుటమాత్రమేకాక, ఈనాడు నిద్రితుండై యున్న నాథునిం జంప నుద్యోగించుచుంటివా? పవిత్రమగు సుక్షత్రియ వంశమునం బేరెన్నికం గన్న పాంచాల దేశాధీశుం గర్భమున జన్మించిన నీవు పేదవాని పొందుభిలషించితివా? వీడునిక్కలి అనూయకుడు. పరిణీతాత్ముడు, నవమోహనాకారుడునగు భర్తను పశువులను గోయు కత్తితో నఱక దొరకొనుచున్నావా? హా! కాలమెట్లు మారినది సీత, సావిత్రి, అరుంధతి, దమయంతి మొదలగు సాధ్వీమతల్లులు పుట్టిన యీ భరతభూమి యీనాడు జారిణుల కాలవాలమా! పాతివ్రత్య ప్రభావముచే దివ్యతేజఃపుంజ కులను వెదజల్లిన యీ సాధ్వీమతల్లి నేడిట్టి కులటలకాశ్రయ మొసంగినదా? పతిసేవ దైవసేవయని తలంచు పరమ పతివ్రతలడుగంటిరా! పరపురుషుని సజ్జంజేరి సుఖించు పాపాత్ములు బ్రబలిరా? ఓ ధర్మదేవతా! నీవెందుం బోయితివి. నీ కలియుగమున నిలువ నీడ లేకపోయెనా? శ్రీరామచంద్రునిచేతను, నలపాలునిచేతను, హరిశ్చంద్రునిచేతను, అల్లారు ముద్దుగాం జూడంబడిన నీవు ఈకలియుగమున జనాదృతిం బడయం జాలకున్నావా! కలియుగ పిశాచమోలి నీశక్తి రిక్తమైనదా? సర్వత్రా నీవు నిబంధనముం బొందుచునందురె? నీకిట్టి మూకీభావమెటు కలిగింది. హా! జయంతకుమారా! మిత్రుడా! నీకెట్టి దుర్గతి పట్టెనయ్యా! అల్లారు ముద్దుగా నీవు చేపట్టిన యువద నీచ సాంగత్య మభిలషించినది. హా మోహామా! పిశాచీ! నీవీ కలియుగ రాక్షసికి సర్వవిధముల సాహాయ్య మొనరించుచున్నావా? నీకుం గులభేదముతోం గాని కాల విచక్షణతోం గాని యుక్తాయుక్తములతోం గాని కీర్త్యకీర్తులతోం గాని పనిలేదా? ఎక్కడి రాజవంశము! ఎక్కడి మేదర వంశము? హా స్త్రీమనశ్చాంచల్యమున్నది సంపదను జూచి

యీ చండాలుని అమేధ్యకరవాసిం జేసినదా? రూపముం గాంచి వానిం గోరినదా? మాట తీరుం గని వెఱ్ఱి మోహము చెంది వానితోఁ గూడినదా? ఛీ! ఎంత సిగ్గు? ఎంత హేయము! తులసీవనములో గంజాయి మొక్కవలె అమృతభాండములో విషబిందువు పడినట్లు నుత్తమజాతిలో నీవొక్కత్తు పొడమినది. మా జనకునకు నీవు ప్రాగ్జన్మకృత పాపమున భార్యయైనది (కొంచమాగి) యిక్కడ గతించినట్టి విచారించుచు నేను జాలము చేసినచో నీ హంతకి నాకంటె యధికముగా నేఁగి మిత్రునిగాని చూచెనేమో! చేయుకాలము విడిచి యేకాంతముగ బట్టినగాని లాభము లేదు. నేనేఁగి నాప్రియసఖుని బహిరంగింతును. (నిష్క్రమించును) తెరపడును.

నాల్గవరంగము—అంతఃపురమునందలి శయనాగారము.

తెర మెత్తగా నిద్రించుచున్న జయంతుడు, ఖడ్గమును జేతబట్టుకొని ప్రభావతి ప్రవేశము.

ప్రభా—(తనలో) ఆహా! మోహమా! నీ వెంతకయినను దగుదువుకదా!

మ. అనుమానంబిసుమంత లేక తగ నయ్యంబేటి నిద్రించు నీ
జననాథాత్మజు నాదుభర్త నిటులన్ జంపించి నాచేత దా
రుణకార్యం బొనరింపఁ జేసెనకటా లోకంబు నిందింపఁగా
కననీ వెప్పుడు న్యాయధర్మయుత సత్కార్యాళి స్వాంతంబునన్.

ఇపుడు నేనేమి చేయవలసి యున్నది. త్రికరణశుద్ధిగా నన్ను ప్రేమించి పరిణయంబాడిన భర్తను ఈ మోటుకత్తితోఁ గడతేర్పవలయునా? ఇట్టి కార్యమును నేనొనరించినచో లోకము నన్ను నిందింపదా! ఆజన్మాంతము నేను వైధవ్యదావాగ్నికిం ధనమనయి దుర్వ్యసనంబునఁ గుందనా? ఇహపరంబులకు దూరములుగానా? నేఁడు గాకున్న రేపయిన నాకృత్యము బయట బడకపోవు గదా? నా తలిదండ్రులు నా సోదరుఁడు నా చెలికత్తెలు నా యీ కృత్యమును దెలిసికొన్న నన్నే మందురు? ఇంతకు నీమహాత్ముఁడు నాకుఁ గావించిన యపరాధ మేమున్నది. (కొంచమాగి) అపరాధమునకేమున్నది. నావృత్తి కాటంకముగదా? నా సుఖమునకుఁ గంటకప్రాయుడు గదా? వీని నిప్పట్ల సం

హరింపకున్నచో నన్నుఁ దనయింటికిఁ గొంపోవును, ఇఁక యుక్తాయుక్తములతోఁ బనిలేదు. నన్నావేశించియున్న మోహపిశాచి వీనిని దనకు బలిగా నిమ్మని కోరుచున్నది. అట్లు చేయుదును.

(అని కత్తినెత్తి భర్తను బొడుచుచుండగ)

(అప్పుడు జయపాలుడు సన్యాసివేషమున ప్రవేశము)

మ. కులటా! మేదరిపోందుఁగోరి తగునా ఘోరాసిచేఁ బూని యీ
లలితాకారుని నాదుమిత్రు నకటన్ రౌద్రాది పీడల్ నినున్
కలకాలంబు నితాంత దుఃఖదితిలోఁ గాల్పంగదా భూస్థలిన్
లలనా బృందము లేదె వీకుదురే ధర్మాధర్మ జాతంబులన్

(అని యామె చేయిని బట్టుకొనును)

ప్రభా—(భయక్రోధములతో గడగడ వడఁకుచు) ఓరోరి దుష్టుఁడా! ఎవఁడ వీవు? రాణులుండు శుద్ధాంతఃపురంబులలో నెందులకు బ్రవేశించితివి?

జయ—ఛీ! దుచ్చారాలా! మహాపాతకి! జారత్వముం గోరట చాలక హత్యకుఁ గూడఁ గడంగితివా? (జయంతుని జూచి) హా జయంతా! హా! మిత్రమా! హా రాజనందనా! నీకీ కులటవలన నిట్టి మర్మరణము సంప్రాప్తమైనదా నీ భార్యగాఁ జేసికొన్నందుల కీమె నీప్రాణములనే తీసినదా! అయ్యో! చెలికాడా! నిద్రావస్థలో ఆమెయొక్క దుష్కార్య పిశాచికి బలియైతివా?

హా మిత్రమా! (అని దుఃఖించుచుండును)

ప్రభా—(తనలో) మోసము జరిగినది (ఆలోచన నభినయించి) ఈ హత్యానేరమును వీనిమీఁద మోసినచో వీనికి మరణదండన విధింపఁబడును (బిగ్గరగా నేడ్చుచు) రక్షింపుఁడు! రక్షింపుఁడు! ఓ రాజభటులారా! ఈ దుర్మార్గుఁ డెవ్వఁడో శయనాగారముం జొచ్చి నానాథుని జంపినాఁడు.

(అవు డిరువురు రాజభటులు ప్రవేశించి జయపాలుని గొనిపోవుదురు.)

తెర పడును.



జయంత జయపాలము

తృతీయాంకము

మొదటిరంగము — కారాగృహము.

తెరయెత్తఁగా నందు గాలుచేతులు బంధింపఁబడియున్న జయపాలుఁడు.

జయ—(తనలో) ఆహా! ఈశ్వరా! తుదకు నాకీదురవస్థం దెచ్చిపెట్టితివా? నీ యాజ్ఞాపాశబద్ధుడనయి నే నెంతలో నెట్లు మారితిని?

సీ. తలిదండ్రిలను వీడి యిలు వాఁకిలిని వీడి
పరదేశములయందు బ్రాకులాడి
భూషణంబులు మాని కాషాయవస్త్రముల్
ధరియించి జోగి వి ధాననుండి
ఇష్టమృష్టాన్నంబు లెరుగక సర్వదా
యుపవాసములచేత సోలిసోలి
ప్రాణాధికుండైన రాజనందను మృత్యు
వును పాడు కన్నులఁ గని సహించి

గీ, అకటకట! చెఱసాలలో న్యాయ రహిత
దుష్టకార్య కలాపుఁడో దురితుఁబోలెఁ
గాలుచేతులు గట్టనీ లీలనుంటి
ఈశ్వరాజ్ఞను దాటంగ నెవరితరము!

స్వామీ! భగవంతా! నాకీ దుస్థితిం దెచ్చిపెట్టినందులకు నేను విచారించుట లేదు. కాని, అయ్యో! నా మిత్రుఁడు జయంతుఁడు!

చ. పలికిన మాటఁ గాదనడు మాయ మెఱుంగఁడు నాత్మలోపలన్
కల ధనమెల్ల బీదలకుఁ గౌతుక మొప్పఁగ నిచ్చుదాత స
ల్లలితపథానువర్తి వర రమ్యగుణుండు మహాత్ముఁడాతనిన్
తలఁపఁగరాని చిత్రగతి దగ్ధముఁ జేసితి వేల నీశ్వరా!

మరణ మెల్లరకు నున్నదే 'జాతస్య మరణం ధ్రువమ్మ' ను సూక్తి ననుసరించి పుట్టిన ప్రతి ప్రాణియు నేఁడు గాకున్న రేపటికైనఁ గిట్టక మానదు కాని యిదేమి? దారుణము! మహాఘోరము! తాను పెండ్లాడిన భార్యయే తన్ను వాడిఖడ్గమున సంహరించుటా! అకటా! జయంతా! యిట్టి దుర్మరణంబును బొందుటకుఁ బూర్వజన్మమున నీవు పాపమొనరించితివయ్యా నీకొఱకై తలిదండ్రులను దిక్కు - నీయూరి నివాసముగావించుకొన్న భార్యనయిన దర్శింపక యీరీతిని గష్టపరంపరలఁ గుడుచుచుంటినే? అట్టియెడ నాకీ మిత్రవియోగముం గల్పించితివా! ఇఁక నాకు గతియేమి! నేను జీవించియున్న మాత్రము ప్రయోజనమేమి! నీకొఱకు వచ్చి నేనిట్లయితి హా! హతవిధీ! (దుఃఖించును)

(అపుడు వీరసేనుఁడు ప్రవేశము)

వీర—(తనలో) శుద్ధాంతఃపురమునందు గతరాత్రి భయంకర హత్యయా! హత్య గావింపఁబడినవాఁడు నా ప్రియసోదరికి భర్తయగు జయంతుఁడా? హత్యచేసిన యాతఁడొక సన్యాసియా? ఏమిది! ఈచిత్రమున కర్థమున్నదా? పురుగయినఁ జొచ్చుట కలవిగాని యంతపురిలోని కీపురుషుఁడెట్లు ప్రవేశింపఁగలిగెను. (పరికించి) ఈతఁడెవ్వడో చూడఁగా మహానుభావునివలెఁ బొడఁగట్టుచున్నాఁడు! లోకవృత్తముల గర్హించి, కాషాయవస్త్రములను ధరించి విరాగియైయున్న యీరాజింతేదిరియునకు మా బావం జంపవలసిన యవసర మేమున్నది? ఆదివ్యముఖారవిందమున ద్వేషముగాని, పగనుగాని సూచించు చిహ్నములులేవే! అయ్యది ప్రశాంతము ప్రేమరస ప్రపూరితము నగు హృద

యమును సృష్టి మొనరించుచున్నదే! ఇట్టి పూజ్యుని నిజా నిజము లెఱుంగకయే మాతండ్రి వధింపఁ బూనినాఁడు. "తండ్రీ! ఎద్దాని నదనుగా నేఁడు వాఁడను కట్టివేయుమనుట యుక్తముగాదు ఆసన్యాసి యెవ్వరో అర్ధరాత్రమునందు విశుద్ధాంతఃపురములోని కెట్లు ప్రవేశింపఁగలిగినాఁడో, వానికిని జయంతునకుఁ గల సంబంధమెట్టిదో మున్నగు విషయములను దెలిసికొనిన పిమ్మటగదా శిక్ష విధింపవలయును" అని పలికి వారికి నచ్చచెప్పి యీహత్యాసందర్భమున సత్యాసత్యములను దెలిసికొనుటకుఁ గొన్ని దినములగడువుఁ గోరితిని జనకుండది దయచేసెను ఇఁక నీముని వృత్తినున్న పూజ్యునిం గలిసికొని సంభాషించి కనిపెట్టెద.

(జయపాలుని సమీపించును)

వీర—(జయంతు నుద్దేశించి)

చ. అనఘచరిత్ర! నాకిట యథార్థము దెల్పుము, నీదువృత్తమున్
మౌనివలె నేల యుంటివి? పరిపూజ్యుఁడె నీవని నాకుఁదోచెడిన్
ఘనమగు కర్మసంచయము గాదని దానిని దాఁట శక్యమే!
మునిజనులేయిన యోగిజన ముఖ్యులునైనను గర్మబద్ధులే!

వీర—మహాత్మా! నీ దర్శనము నాకు గౌరవాస్పదమై యున్నది దారుణ హత్యాపరాధమిప్పుడు నీమీఁదు మోపఁబడియున్నది. ఇందులకు నీవేమందువు? నాకు మాత్రము నీవిట్టి దుష్కార్య మొనరింతువను శంకలేదు నాకు నీ నిర్దోషిత్వము నెడల నమితమగు విశ్వాస మేర్పడియున్నది.

జయ—అయ్యా! పురాకృత కర్మానుసారమున నేనీరీతిని గారాగృహాబద్ధుఁడనై యుంటిని అమిత దుఃఖభారముచేఁ గృంగి కృశించుచున్న నన్నేల పలుకరింతువు? నావృత్తాంతము నీకెందులకు?

వీర—మహాత్మా! నీవు ధీసంపన్నుఁడవు. తేజశ్శాలివి. కొండొక కార్యార్థమై యీవేషము బూనియుందువని నేనూహించుచున్నాను. ప్రస్తుత మెల్లరు నిన్నపరాధిగా భావించుచున్నారు. ఇయ్యెడ నీవు జననిందాగ్ని కాహుతి కాఁగూడదు. నీ అసహాయకత్వమును

వెల్లడి చేయవలయును. సందేహింపకుము. నన్ను నీ సహోదరునిగా భావింపుము నీవెరింగిన సత్యమును నాకుఁ దెలుపుము. నీవు మూకీభావము వహింతువేని, నాజనకుఁడు నిన్ను నేరస్థునిగా భావించి శిక్షించును. దానివలన నాతనికి మహాపాతకము సంభవింపవచ్చును. చెప్పుము. నీ వెరిగిన సత్యమును జెప్పుము

జయ—నేను పెదవి మెదపితినేని నీహృదయమునకు సంతాపము కలుగును నేనెందుల కన్యులనుగూడ శోకతప్తులుగాఁ జేయవలయును. ఈలోకములో నాకుఁ బ్రియతమమగు పదార్థము నన్ను విడిచిపోయినది ఇక నేను బ్రతికినను లేకున్నను నాకంత విచారము లేదు. నన్ను దోషిగా భావించి నీ తండ్రి శిక్షించిన శిక్షింపవచ్చును.

వీర—(తనలో) ఆహా! ఇందేదియో నిగూఢ రహస్య మిమిడయున్నది. కాంత లెంతకయినఁ దగుదురు కదా! (ప్రకా) హాభాగా! నీవు నాప్రార్థనమును మన్నింపవలయును. నాకడ నేమియు దాచవలదు, నాకు విచారకరమయినఁ గావచ్చును లేకున్నఁ బ్రాణాపాయకరమే కావచ్చును. మీరు సంకోచమును విడిచిపెట్టుఁడు.

జయ—అయ్యా! నేను నీ ధీపటిమకు సంతసించితివి. నీవీ హత్యావిషయికమగు రహస్యమును దెలిసికొనఁ గోరితివేని, రేపురాత్రి యెల్లరు నిద్రించిన పిమ్మట నాకడకురమ్ము మన మిరువురము కొండొక తావునకుఁ బోవలసియున్నది.

వీర—నీవు చెప్పిన చొప్పునఁ జేయుదును ఇకనేను పోవుచున్నాను.

జయ—మంచిది రహస్యమును గాపాడుము.

వీర—(నిష్క్రమించును) (తెర పడును)

రెండవరంగము—సౌధమున కావలిభాగమున అరుగుమీద

జయపాలుఁడు—వీరసేనుఁడు

జయ—వీరసేనా! నీవు నాయాజ్ఞ నతిక్రమించరాదు. తుదివఱకు జరుగఁబోవు పరిస్థితులను ప్రశాంత హృదయముతోఁ జూడవలయును, గ్రహింపవలయును, ఉద్రేకమును విడువుము.

వీర—మిత్రుఁడా! నాకేమియు బోధపడుట లేదు, ఇపుడే విజయుఁగ నున్నదో ఇట్టి నిశీథసమయమున నీయరుగుమీఁద చాటుసాయంగతి నునమేల పరుండవలయునో! నాకేమియుఁ దెలియుటలేదు.

జయ—(తలుపు చప్పుడు విని) మాటలాడకుము. కిక్కురుమనక కొల్లఁగాఁ గదలక మెదలక పరుండియుండుము. నేను నట్లే చేసెదను.

వీర—అట్లే చేయుదు

జయ—తాను నట్లే చేయుచున్నాఁడు.

(అపుడు ప్రభావతి ప్రవేశము)

ప్రభా—(తనలో) అందఱు గాఢనిద్రాపరవశులై యున్నారు. ఈ సమయము నేను మేదరియింటికేఁగెదను. (నిష్క్రమించుచున్నది)

వీర—[ఉద్రేకముతో] ఆఁ! ఏమిది? నాసోదరి! సోదరి ప్రభావతి!! యీమె అంతఃపురమును వీడి యిట్టి రాత్రిసమయమున నెక్కడికేఁగుచున్నది?

జయ—వీరసేనా! రమ్ము మన మిరువురము నామెను వెంబడింపవలసియున్నది.

వీర—(తనలో) హా! దైవమా! ఎట్టి దారుణ సంఘటనమును నాకన్నులకుఁ జూపింతువు? ఎట్టి భయంకరవార్తను నా చెవులఁ బడవేయుదువు?

జయ—వీరసేనా? ఏమి యోజించుచున్నావు?

వీర—పూజ్యుఁడా! ఏమియు లేదు. నీవు చెప్పినట్లు చేయుదును.

జయ—అయినఁ త్వరగారమ్ము పోవుదము.

(నిష్క్రమింతురు) తెరపడును.

మూఁడవ రంగము — మేదరివానియిల్లు

ప్రవేశము వెంకఁడు — ప్రభావతి.

[వారముఖ్యులై చాటున జయపాలుఁడు, వీరసేనుఁడు]

ప్రభా—బావా! వెంకబావా!

వెంక—అదిగది నెక్క! రవ్వలాంటి మాటాగ్గిసినావు.

వీర—హా శ్రీహరీ! వదలుము, జయపాలా! నన్ను వదలుము ఖడ్గముతోఁ బోయి యిరువుర నొక్కవేటుతోఁ గడతేర్తును.

జయ—(వారించుచు) వీరసేనా! ఇందులకా నీవు నన్నుఁ గారాగృహమునుండి తీసికొని వచ్చితివి! సత్యమును తెలిసికొనవలయునన్న వెనుక తప్పక మిన్నక చూచుచుందుమా. లేదంటివా! నేను యథాప్రకారము కారాగృహమునకుఁ బోవుదును.

పరిఘా— చూచితివా సాహసము.

వెంక—ఏం! కొంపతీసి అటుకోన్నంతా సేసిపోనా! నా రాజా! నారంగా! నాకోడీ! నీవుపుట్టింది గాజోరి పుట్టుక? తల్లినా వంటే ఒక పుచ్చకాయ కాదు. కోట్లు యేలు వచ్చులు అరాబుదాలు ఎగరేతావు. ఇంతే చమపడి కత్తినూరిచ్చినానుగందా నసీబాగా జరిగిందా?

పరిఘా—జరిగించిన సంగతి పూసగుచ్చినట్లు చెప్పుచున్నాను వినుము

జయ—(జనాంతికముగా) వీరసేనా! శ్రద్ధగా వినుము.

వెంక—సొప్పే సిలకా, కోయిలా సెప్పూ, ముందొక్కసాలి ముద్దెట్టుకోని (ముద్దెట్టుకొనును)

వీర—(కోపముతో) చీ! చండాలినీ! నిన్ను ముక్కముక్కలుగాఁ గోసి కాకులకును గ్రద్దలకును ఎగురవేసెదను.

జయ—నేను కారాగృహమునకు బోవ్వునెదవా? నీవు శాంతమును వహింతువా?

వీర—అయ్యో! చచ్చితిని, ఆరునెలలు క్రిందట చచ్చితిని. ఇంక మాటాడి నన్నడుగుడు ఏమయినఁ జూడనిండు. ఏమయినఁగానిండు.

వెంక—సొప్పే, పనసపార సిలుకా? సొప్పు మొగడ్ని కడతేరిసిన ముచ్చరాలా, సెప్పు.

పరిఘా—నీవిచ్చిన కత్తినిబట్టుకొని తిన్నఁగా నంతఃపురమున బ్రవేశించితిని, అంట గాఢనిద్రాపరవశుండైయున్న నామగనిని ఒక్కపోటుతో గడతేర్చితిని.

వీర—హా! పాపాత్మురాలా!

వెంక—(బుజము నెగుర వేయుచు) సన్యా! సన్యా! ఇవా నుగుచు సంకోచం బలిచ్చినావు శబాష్ శబాష్ యేదేది, ఇంకోపాలి పీకట్టుకోని (ముద్దిడుకొనును)

పరిభా—అప్పుడు హఠాత్తుగా నొక సన్యాసి పరుగిడుచు వచ్చినాఁడు.

వెంక—(భయముతో) కొంప కూల్చేసినావు అర అరా! అర అరా! ఇంకేటి సేసీది? గోరకష్టావేటి?

పరిభా—వెర్రిబావా! నేను దొరకుదునా? వానిఁ జూచుట తోడనే బిగ్గఱగా నేడ్చుచు "ఓరాజభటులారా! రక్షింపుఁడు? రక్షింపుఁడు ఈసన్యాసి నా నాథుని సంహరించినా" డని బొబ్బలిడితిని.

వెంక—సన్యాచోకూ! వహ్వా తెలివి! వహ్వా బుద్ధి? శబాస్, శబాస్ యింకోపాలి ఏదీ ముద్దు

పరిభా—అపుడు రాజభటులు వచ్చి యాజోగిని బంధించి చెఱసాలకుఁ గొనిపోయిరి. ఆతఁడు రేపో నేఁడో వురితీయఁబడును.

వెంక—ఆరితస్సాదియ్యా! ఎంత సెమత్కారం సూపేసినావు.

(అని పరిభాషిణిని కౌఁగిలించుకొనును)

వీర—(జయపాలుని కాళ్ళపైఁబడి) మహాత్మా! రక్షింపుము! నిరపరాధులకీయపఖ్య సంప్రాప్తమాయెనే.

జయ—(లేవదీసి) మిత్రమా! ఊరకొనుము విధివిధాన మెంతటివానికేని యనుల్లంఘనీయము

వీర—(తనలో) ఇఁక నీయురవురము నుపేక్షింపరాదు. (ప్రక్కకు దిరిగి) అదే! నగరసంచార మొనరించు రక్షకభటులు? (ఎలుగెత్తి) ఓ రక్షకభటులారా!

వెంక—(నిలువఁ దుల్లిపడి) ఓలబ్బా! దేముడా! దేముడా! దిక్కుమాలినదంతు మెంతపనిచేసినాది?

ప్రభా— (చూచి) ఆహా! ఇక నేమున్నది? నా సోదరుండు నాటికి సన్యాసి? నాపాపము పండినదికాబోలు!

(అప్పుడిరువురు రాజభటులు ప్రవేశించి)

భటులు—జయము జయము యువరాజాగారికి—

విర.—భటులారా! మీరీయిరువురను గాలుసేతులు బంధించి కొనిపోయి చెఱసాలలో బడవేయుండు (జయపాలునితో) మిత్రుడా! రమ్ము నునపోగుదము (యిరువురు నిష్క్రమింతురు)

సెంక (భటులతో) మహారాజా! రచ్చించండి. రచ్చించండి. మీరాగులాపోస్ని నేనో కర్మం ఎరుగను యిసనకర్రి కానలని యీ మొచ్చినాది.

(రాజభటులు వాని మాటలను వినకయే యిరువురను దోడ్కొని పోవుదురు) తెరపడును.

బాలనాగమ్మ

(స్టేజిడ్రామా)

బాలవర్ధిరాజు శౌర్య ధైర్య గాంభీర్యము ప్రతిఫలింప జేయు నాటిక.

మాయలమరాటీ మోసకృత్యములు—మా రాణీతనము, మర్మ రహ స్యములు—వాడలు పులకరింపజేయు కథాసంవిధానములతో, గుండె లుదద్దరిల్ల జేయు సీనులు, భయానక సంఘటనలతో విస్ఫులింగములు గ్రక్కు పద్యగద్యములతో వెలువడినది జంగమదేవరుల తంబురతీవెల నుండి ప్రద్భవించిన యీనీగ యశోగానము ఆంధ్రదేశమున ప్రతి పల్లెల నిండిన కథ. యీ నాటిక ఆంధ్రనాటకరంగస్థలమును అలంక రించినది. త్వరపడుడు. వెల 1—4—0

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు,

సంస్కృతాంధ్ర బుక్ డిపో, రాజమహేంద్రవరము



జయంత జయపాలము

చతుర్థాంకము

మొదటిరంగము—సభాస్థలి. ప్రవేశము—విచారగ్రస్తుఁడై వీరసేనుఁడు.

వీర—(తనలో) హా! సోదరీ! ప్రభావతీ! ఎంతటి దుష్కార్య మాచరించితివే?

సీ. సద్గుణోపేతవై సద్వంశమును గాంచి
తనరుదువంచు నేఁ దలఁచినాఁడ
పతిసేవ జేయుచు భామాలలామవై
నించెదంచును విశ్వసించినాఁడ
పుట్టినయింటికి మెట్టినయింటికి
ఖ్యాతిఁ దెచ్చెదవంచు నలరినాఁడ
"పాంచాలిరాట్పుత్రి పరమసాధ్వీమణి"
యనిపొగడ్తలనందె దన్నువాఁడ

గీ. కాని యింతి జారత్వమూని వంశ
గౌరవంబును బుగ్గిఁగో గలిపి భర్త
జంపెడి మహాపిశాచ చపలచిత్త
వగుదవంచుఁ దలఁపలే దాత్మ నెపుడు

అయ్యో! విశ్వవిఖ్యాతము అతిపునీతమగు సుక్షత్రియ వంశమును గంగలోఁ గలిపితివే! హా పాతకురాలా! నీ కెంతటిదుర్బుద్ధి పుట్టె నే? పతినే దైవముగాభావించి యనవరత మాతని ప్రియము సాదా

విందములను బూజించి సావిత్రి, సీత, దమయంతి మున్నగు సాధ్వీమ తల్లుల ఛాయదనుగమనించి వేగాంచుటకు బదులు భర్తను గడతేర్చితివా? హా జయంతకుమారా! నీవీనీచురాలిని పెండ్లియాడకున్న నీకీ దుర్మరణము సంభవించి యుండదుగదా? అకళంకాత్ముండవగు నిన్ని కాలభుజంగము తనబొట్టంబెట్టుకొన్నది (అంత పాదముల చప్పుడు వినబడును) ఆ వచ్చువారెవ్వరు! (పరికించి) మంత్రివరుడగు సత్యపాలుండితోఁగూడ దండ్రిగారు వచ్చుచున్నారు అహా! హేయగు నీవాగ్ పాలించినచో నీ మహాత్మ్యమిది కోమలవ్యాపయమ్మెట్టి పరితాపాన్ని కింద నమునకో కదా?

(అపుడు చిత్రకేతుండు—సత్యపాలుండు ప్రవేశించును
యుచితాసన మలంకరించును)

చిత్ర—(విచారముతో) కుమారా! అంతఃపురమున జరిగిన దురంతహత్యంగూర్చి, నేను నాడా వస్యాసికి మరణదండన విధియింపం బోగా నన్ను వారించి నిజానిజములను దెలిసికొనంగోరి కొన్ని దినములు గడువడిగితివిగదా!

వీర—జనకా! నేనా నేరముంగూర్చిన సంగతులన్నియుం దెలిసి కొంటిని నేరస్థులను బట్టుకొని బందియందుంచితిని యిపుడే వారి నచ్చటకు బిలిపించెదను. నీవుమాత్రము ధైర్య మిడువరాదు శాంతమును త్యజింపరాదు వ్యాకులము పొందరాదు (ప్రక్కకుదిరిగి) ఓరీ సేవకా!

సేవ—(ప్రవేశించి) మహాప్రభూ!

వీర—చెరసాలలో బంధింపబడిన నేరస్థుల నిటకుం దోడ్కొని రావలసినదని రక్షకభటాధికారికి తెలియంజేయుము.

సేవ—చిత్తము! (నిష్క్రమించును)

చిత్ర—(స్వగ) కుమారుని మాటలంబట్టిచూడంగా నాకాందోళన మెక్కువగుచున్నది యట్టిట్టి వ్యక్తులు నాకన్నుల బడుదురో కదా!

[అంత కొంతసేపటికి రక్షకభటాధికారి ప్రభావతిని, పెదపాపిని, సన్యాసిని దీసుకొనివచ్చి సముఖమునఁబెట్టును]

చిత్రే—(కుమార్తెను ... ఆశ్చర్యముతో) వీరసేనా! వీరసేనా! ఏమిది దారుణము! అన్యాయము! ఈమె ప్రభావతి కాదా?

వీర—తండ్రీ! నేను అదియే హెచ్చరించితినిగదా! ఉద్రేకము మానుము ఆమె ప్రభావతియే! నీకు కుమారియే! నా చెల్లెలే! మీకు నిస్సార సర్వవిషయములు వినుచుండుదంతియే.

చిత్రే—[విషణ్ణుఁడై] అయ్యో! ఎట్టి కష్టకాలమగునా చెప్పఁ బడునో!

వీర—ఓసి! కులటా! నీ పాపపుపని యెట్లు బయటబడితివి?

వెంక—[ప్రవేశించి] దండమండి మహారాజా! మరిగంతేనండి సత్తెం సెప్తాతానండి సెప్తాతినండి బాబూ పెదకోరు కటాక్షించాలి సెప్తాతినండి.

వీర—చెప్పుము చెప్పుము.

వెంక—మరిగంతేనండి మహారాజా! ఆపొట్ట అమ్మాయిగారొ ఉన్నారండి ఎవరేతం తే అంతేనండి నాతోటినొక్క? సెప్తాతినండి దేవరా నూకాలమ్మతోడు – గంగాలమ్మతోడు – భూదేవతతోడు సత్యపతి తండ్రి బ్రహ్మదేవుడుతోడు – గాంధ్రులాకినోడుకు కుమారుడుతోడు మాయింటికాడోళ్లతోడు – మీయింటి కాడోళ్లతోడు.

వీర—(కోపముతో) తులవా! నోరుచక్కగా దిద్దుకొనుము లేకున్న నెప్పుడో చూడఁబోవు యములోకము నిప్పుడే చూడగలవు.

వెంక—(భయముతో వణకుచు) చెమించుకోవాలి బయంసేత తబ్బిబ్బయి నోటికొచ్చినట్టుగనేత్తున్నాను తప్పులు దిద్దుకోండి మహా రోజా! మదిగంత్నేండి యింతమంది మీవద్దొక్టేసి మీదసెయ్యేసి నాను సెప్పి దేతంతే యీరాసోది బొట్టండి ఒకనాడండి రాతిరికాడండి మాయింటికి వచ్చిందండి. నేను "అమ్మగోరు యింతగొప్పోరుగందా!

మా పాదాలకడకు వచ్చేరేం" అని అడిగితే "యినక్ర కావలసి నీకాడకొచ్చినునానందామె ఆపాలంగానండి నన్ను రాచోరిబటులొచ్చి కాలూసేతులు కట్టిసేరండి ఈమెంగో కూడాతీసుకొచ్చి ఖయిదుకో త్రోసేసినారండి ఇంతకంటె ఏవున్నాం నేనెరుగనండి ఏలినోరు నన్ను మన్నించాలండి నాపెళ్ళానికి లేక లేక మారాజా! నానొక్కణ్ణేనండి మొగుణ్ణి

రత్న—వెధవా! శ్రీకృష్ణా! ప్రభావతి సన్నిధిన నీయిష్టమువచ్చినట్లు మాటాడుచున్నావా ?

వీర—(ఖడ్గమునుదీసి) దురాత్ముడా ! నాయొద్దనేలబొంకెదవు ? నిజము వచింతువా ? లేకున్న నీ ఖడ్గముతో నీవు మెదురుబొంగులను నఱుకునట్లు నీతలను నఱుకుమందునా !

వెంక—[వణకుచు] సెప్పుతాను బాబయ్యా సెప్పుతాను యినుకోండి అంతానిజమే సెప్పుతాను ఈఅమ్మోరికి నాకు మూడేళ్ల కాడున్నంచి నేత్తండి.

చిత్రి—(తలవాల్చుకొను) శ్రీహరి! శ్రీహరి!

వెంక— ఈమె పతీరాతిరికాడా అందరూనిద్దరోయినాక మా యింటి కొత్తుందండి కొంతసేపుండి మేం ఎరగనట్టుపోయి నిద్దరోతా దటండి మొన్నండివొచ్చి నా మొగుడొచ్చినాడు అన్నిసంపెత్తాను ఆడు మనసుకాని కాటంకంఅని నన్ను కత్తడిగిందండి ఎదవని బుద్ధిగడితిని తెల్లో, తెల్లో మంచికో, చెడ్డకో, మెదుళ్ళు తెగ్గొట్టుకొనే కత్తిచ్చినానండి ఆప్పటిమట్టుకదట్టుకొని ఎళ్ళిపోయిందండి మళ్ళీ నిన్నరాతిరికాడొచ్చి "సంపేసినాను నామొగణ్ణి సంపుతూవుంటే ఆడోసన్నాసి వొచ్చాడు ఆడికిదొరకకుండా" ఓరాచోరిబటులారా! యీసన్నాసి నామొగుణ్ణి సంపినాడనియేడిసినాను, అప్పుడొచ్చి ఆళ్ళు ఆణ్ణి పట్టుకొని పోయినారు అని సెప్పిందండి మారాజా! పబూ సేసిందితప్పు గోప్పోరితో రంకుసేయడంగొప్పతప్పు మోగంఆపుకునేక ఏలాగో ఏడిసినాను రచ్చించవా, మీ దేబారం బచ్చించినా మీ దేబారం మీ గులాపోణ్ణి.

వీర—ప్రభావతీ! నీ విందులకేమందువు!

ప్రభా—(తలయెత్తకుండా) నేనేమియు ననజాలను. సర్వమూ సత్యమని యొప్పుకొనుచున్నాను.

చిత్ర—కుమారా! నాకుఁతలతిరుగుచున్నది నేనుపోవుచున్నాను నీవు దోచినరీతిని వారిని శిక్షింపుము. [సభ పీడి వెడలుపోవును]

వీర—ప్రభావతీ! నీవు చేసిన పాపకృత్యమునకు శిక్షాస్మృతి యందుఁ జెప్పఁబడినరీతిని నీకు మరణదండన విధించవలయునది నేను నీతో విశేషముగాఁ బ్రసంగింపనొల్లను కాని పశ్చాత్తాపము రోగము లకౌషధమువోలెఁ బాపములకు శరణ్యము ఉరికంబము నెక్కనపు యిన నీవొనరించిన దుష్కృతులను దలంచుకొని పశ్చాత్తాపమును బొందుము అంతియే నేనునీకు జెప్పుమాట భటుఁడా. ఈమెను గొని పొమ్ము ఆజ్ఞాపత్రమును మీకు మంత్రియగు సత్యపాలుఁడందఁజే యును అప్పుడు యదోచితముగా నురిదీయుము.

భటు—చిత్తము. (ప్రభావతిని గొనిపోవుచున్నారు)

వీర—ఓరీ! మేదరీ! నీకా జన్మాంతము ద్వీపాంతర వాసము విధించితిని పొమ్ము.

వెంక—బాబూ బాబూ మన్నించాలి.

భటులు—రమ్ము వెధవా! (అని తన్నితీసికొని పోవుచున్నారు)

వీర—పూజ్యుడా! రమ్ము మన మేగుదము.

(అందరు నిష్క్రమింతురు) [తెర పడును]

రెండవరంగము.

ప్రవేశము వీరసేనుఁడు—జయపాలుఁడు

వీర—పూజ్యుఁడా! నేటితో మావంశమే సముద్ధరింపఁబడినది, దుష్టచిత్తయగు నాకులట యురికంబములందసువులను దొఱంగినది.

జయ—వీరసేనా! నీవు ధర్మసంరక్షణముగావించితివి సోదరి యని శంకింపక తగిన శిక్షను విధించితివి నీకుఁగల యీన్యాయబుద్ధియే నీనామ ఆచంద్రతారార్కం భూమిపై నిలువగలదు.

వీర—పూజ్యుడా! నీ యీదుస్థితికి కారణమేమి?

జయ—మిత్రమా! నాదురవస్థను తెలిసికొనవలసిన యవసరము నీకేమియున్నది? నేనొక నిర్భాగ్యుడను పాపాత్ముండను! ప్రియమిత్రుని గోల్పోయితిని. నాజీవితము అంధకారబంధురము దుఃఖాక్రాంతము,

వీర—(తనలో) అక్కటా! ఈతని నెన్నివిధముల బ్రశ్నించినను దననిజస్థితి నెఱుకపఱచుట లేదు వాక్కునందలి గాంభీర్యము ముఖమునందలి తేజస్సు కన్నులయందలి నైర్మల్యము ఈతండొక సుక్షత్రియ యువకుండని చెప్పక చెప్పుచున్నవి (ప్రకా) పూజ్యుడా! నేను బ్రతిమాలుకొన్నను నీవేమియు జెప్పుటలేదు పోనిమ్ము నిన్నింతకంటె నే క్షమించి యడిగినచో నీమనసునకు నొప్పికలుగునేమో! నీమనసునందలి యభీష్ట మేదయిననున్న నెరింగింపుము తీర్చెదను.

జయ—(తనలో) ఈతండు నా యభీష్టమీడేర్చునట ఏమోగాని యిది బాగున్నది నామిత్రుని యస్థులనైన జూచెదను అతనిం జూచు భాగ్యము లేకున్న వానినయిన జూచి సంతోషించెదను (ప్రకా) ఓ దయామయుడా! నీకు నాయందింత యనుకంపమున్న మున్నయించెనేని పెట్టెయందున్న రాజకుమారుని యస్థికలం బ్రసాదింపుము అంతకంటె నాకు వేఱొండేదియు వలదు.

వీర—(తనలో) ఆహా! ఏమి యీతని మిత్రవాత్సల్యము! (ప్రకా) పూజ్యుడా! తప్పక నీకోరిక నెరవేర్తును. నాకు సెలవిమ్ము దుఃఖాక్రాంత స్వాంతులయి యున్న తల్లిదండ్రుల నోదార్చి వచ్చెదను. (నిష్క్రమించును)

జయ—(తనలో) హా జయంతకుమారా! స్నేహమెంతపని చేయించుచున్నది ఈపాడుకన్నులతో నేను నీయస్థులం జూడవలయునా? అక్కటా! ప్రభావతీ! స్త్రీలు సరళస్వభావులనియుఁ గోమలహృదయులనియు, దయార్ద్రచిత్తలనియు, అబలలనియు గ్రంథములు చెప్పుచున్నవి. నీవు అట్టి స్త్రీజాతిలోఁ దప్పపుట్టితివా? లేక భూస్థలినున్న కాంతలలందరు నీవలెఁ జపలచిత్తలేనా? (కొంచెమాగి) ఆ మరచితిని

నేటికి నాకు [illegible] [illegible] [illegible] [illegible]లయినవి. ఇంతవరకు నా భార్యను [illegible] [illegible] [illegible] [illegible] మనే యనుసరించునో. లేక [illegible] [illegible] [illegible] [illegible] యున్నదో. నే నటుఁ జేసి తెలిసికొ[illegible] [illegible] [illegible] [illegible] [illegible] నా పుత్రుం డు[illegible]స్థికలం [illegible] [illegible] [illegible] [illegible] పురమునకు బోయె దను. ([illegible])

[illegible] పడును.

చతుర్థాంకము—సంపూర్ణము.



శ్రీ రంగరాజ చరిత్రము

పంచమాంకము

మొదటి రంగము.—విశాఖపురమునందలి అంతఃపురము.

(ప్రవేశము—చాపల)

చాప :—(తనలో) అహా! నాథునకు నామీద నెంతనిర్దయ నేటికి మూఁడుసంవత్సరములయినది. వివాహము జరిగి వివాహకాలమున నాతని ముఖపద్మమును దర్శించుటే కాని, మఱిఁజూడ లేదు. ఎన్నిదినములని నాథుని పాదారవింద సేవాభాగ్యము లేకుండ గడపగలను? పుట్టినింట నింతకాలమున్న లోకులు నన్నేమందురు. పతిసహితమున్న నటవీకాంతారమే సుందరసౌధరాజము; కేసరి శార్దూలాది భయంకర మృగములే పరిచారికలు కష్టములే సుఖములు, దారిద్ర్యమే మహాభాగ్యము. దైవముకంటె సర్వోత్కృష్టమగు పతిసేవ లభింపని కాంతలకు భోగములు వర్జనీయములు సుఖములు త్యాజ్యములు, క్రీడలు పహ్యములు వేయేల? వారు మృతజీవులు. వారిసుఖపాలనమున్న, గౌరవము పూజ్యము. ఇహమున సత్కీర్తికి బలమునను పరలోకానందమునకు హేతుభూతమగు పతిసేవ యందలి ప్రాశస్త్యమును వర్ణించుట కెవరికి శక్యము.

సీ. సంసారమను మహాసాగరంబును దాఁటఁ
ప్రాణనాథుని సేవ భవ్యసేవ!
అపవర్గపూత సౌధారోహణమునకుఁ
ప్రాణనాథుని సేవ మంచిమెట్టు!

[illegible] ప్రసిద్ధికి
ప్రాణనాథుని సేవ వసుధజనము!
ఘోరపాప[illegible] ప్రభూతాపహరణ [illegible]
ప్రాణనాథుని సేవ వజ్రధార

సీ. [illegible] పవిత్రకరము
సౌఖ్య[illegible] సకల దురితహరము
నిత్యసత్కీర్తికరము [illegible]
ప్రాణనాథుని సేవ సద్భాగ్యగరిమ.

అట్టి ప్రాణనాథుని పవిత్రపాదారవిందములను భక్తితోఁ బూజించు సద్భాగ్యము నా కెన్నఁడు లభించునో కదా!

చ. సుగుణుఁడు దరిద్రుఁడైన నపమార్గుఁడునై చరియించుచున్న పా
పగతులఁ బొందినన్ మిగుల పాతకుఁడైనను జారుఁడైనఁ దా
సుగతిని బొందఁజాలని ప్రచోదకుఁడు [illegible] క్రూరుఁడైననున్
మగువల కాతఁడే పరమపావనుఁడైన విభుండె మియ్యెడన్.

ఈ సచ్ఛాస్త్రములు వేనోళ్ళ ఘోషించుచున్నవి. నా నాథుఁడు పరమ సద్గుణుఁడు అమిత తేజశ్శాలి అట్టి యొక మహాత్మునికంటె నా కాప్తు లెవ్వరు? నాకు పూజ్యు లెవరు? ఓ భగవతీ! ఓ కాళికాదేవి! నీవే నాకు దల్లివి! నేటివరకు నా కేకొంతయు లేకుండ కంటికి రెప్పవలె నన్ను గాపాడుచున్నావుగదా! నేటికి మూఁడేండ్లయినది నాథుని ముఖ సందర్శనలాభము పడయలేదు నాపై నీ దయారసముం జిల్కుము నన్ను మన్నింపుము భర్తృసేవాభాగ్యమును ప్రసాదింపుము.

తెర పడును.

రెండవ రంగము—అంతఃపురము. ప్రవేశము—మదనిక.

మద:—(తనలో) ఆహా! ఏమి యీ దేవి పాతివ్రత్యప్రభావము. నిన్న కాళికాలయమునకుబోయి తల్లిమ్రోలఁ బూజాద్రవ్యములను సమర్పించి అంజలిఘటించి నిశ్చలభక్తితో హృత్కమలమున

ధ్యానించునంతట కాళికాదేవి సాక్షాత్కరించినది "చారుమతీ నీ భక్తికి మెచ్చితిని నీ పాతివ్రత్యము శ్లాఘాపాత్రము? త్రిలోకపూజ్యము. నీవు నీ కుడిచేతిలో కాకసంబరనే మృతులైనవారు పునర్జీవులగుదురు" అని చెప్పి యంతర్ధానమొందినది. ఆహా! ఏమి ... యోగీంద్రుల కయినను పొందరాని వరమును పొందినదికదా! ఇక నీమె కసాధ్యమైన కార్యమేమున్నది? ఆలోచించిచూడగా పతివ్రతల కసాధ్యమైన కార్యమేమున్నది? ఒకతె యగ్నిగుండములోబడి సురక్షితయై ఈవలకు వచ్చినది. వేరొకతె యినునిగుఱ్ఱములను మెత్తబడజేసినది. ఇంకొకతె చనిపోయినవాని బ్రదికించినది. మరియొకతె త్రిమూర్తులను బాలురంజేసినది. పతివ్రతల కసాధ్యమేమున్నది అదుగుచితిని? నాచెలికి లభించిన వరములం దలంచుకొని అసలు విషయమును మరచితిని నేడు నా చెలిభర్త వచ్చుచున్నాడట మహాకాళికాలయమునొద్ద నల్లని దోడ్కొనివచ్చుట కేడ నేగినాడు నేను పోయి సౌధోపరిభాగము నుండి యాతని వీక్షింపవలయును. (నిష్క్రమించును)

తెర పడును.

మూడవరంగము—ఉద్యానవనము ప్రవేశము—జయపాలుడు.

జయ :—(తనలో) కేకి కేకియే. కాకి కాకియేకదా. ప్రభావతి ప్రభావతియే. చారుమతి చారుమతియే ప్రభా కు చారుమతి యెట్లగును? చారుమతి ప్రభావతి యెట్లగును? ఈమెకు నామెకు హస్తిమశకాంతరమున్నది. ఆమె జారిణి, ఈమె సాధ్వీమతల్లి ఆమె భర్తృమరణముం గోరి దుశ్చరిత్ర ఈమె భర్తృక్షేమంబారసి యహారహంబు లద్దానికై తపించు సుపవిత్రచరిత్ర పాంచాలనగరము వీడి సన్యాసివేషముతోడనే యిందు ప్రవేశించితిని అనుదినము బలువిధములనీమె చర్యల గనిపెట్టితిని. కాని యణుమాత్రమయిన నవినీతి లేదు. ఎల్లవేళలయందు గాళికాదేవి సమ్ముఖంబున మోకాళ్ళనాని భక్తిపూర స్వరంబుగ గీతములం బాడుచు నంజలిమోడ్చి మూర్తీభవించిన

భక్తియోజన గన్పట్టుచు నిశ్చలమనస్కురాలై పతిసందర్శనము ప్రసాదింపుమని ప్రార్థించినది. ఏతద్వచనంబులను నీనుబార వింటిని మహాపతివ్రత ఆదినాఁడే సుక్షత్రియ గర్భమున నుద్భవించియు స్త్రీధర్మము నంద్యజించి స్వ్యానాధిక భారమును బోనాడి యెగ్గుసిగ్గుల బాటింపక లోకభీతికిగాని పాపభీతికిగాని చలింపక నీచకులోద్భవుండగు మేదరి సాంగత్య మనలభించిన ప్రభావతి సర్వులుం గాంచినంతనే కాగతలు విశేషించి పుట్టింటనుండు వారెల్లరు నామెవలె సంచరింతురని తలంచి మోసపోయితిని ఉప్పు ఉప్పే? కప్పురము కప్పురంబే? (పరిక్కరిజూచి) అల్లదే సాధ్వీమణియగు నా ప్రేయసి చారుమతి యిటువచ్చుచున్నది ఆహా ఈమెంగాంచి యెన్నిదినములయినది రాకయొక్క రాకంగోరు కుముదాంగనకైవడి నా హృదయ మీమె సందర్శన మభిలషించుచున్నది.

(అపుడు చారుమతి ప్రవేశము)

చారు—(సాష్టాంగప్రణామ మాచరించును)

జయ—(లేవనెత్తి కూరుచుండబెట్టుకొని తనలో) ఈమె వర్తనమే మియు నెఱుఁగనివానివలె శంకించుచున్నట్లు లీమెంతో నివ్యాజ సంభాషించి చూచెదను. (ప్రకా.) ప్రేయసీ!

చారు—(జయపాలుని పాదములచెంతఁ గూర్చుండి) నాథా? నాథా! ఇన్నిదినములకీ దీనురాలిమీఁద ననుగ్రహము జనించినదా! వివాహమయి నేటికి మూఁడు సంవత్సరములకాలము గడచెనుకదా? నే నెట్టులుంటినో, యేగతిగుడుచుచుంటినో యొకపుడయినా విచారించితిరా మీ చరణదాసిమీఁద మీకింత నిరాదరణకూ? అయ్యో! సతులకు బతియేకదా రేడుగడ మీ రెఱుంగని ధర్మములుగాని మీరు చదువని శాస్త్రములుగాని మీరు నేర్వని నీతులుగాని యెందున్నవి?

జయ—(తనలో) ఆహా! ఈమె పలుకులు నా కానందదాయకములుగదా! అటులయ్యు నీమెతో నివ్యాజ నించుకసేపు వేరువిధమున సంభాషించిచూచెదఁగాక (ప్రకా) కాంతా! సతికి బతియే వేడు

గడయనుమాట నీ కాలంబున బాటింపదగినది కాదు. పురాణకాలమున బ్రసిద్ధిగాంచిన సీత, సావిత్రి, యరుంధతి, యనసూయ, చంద్రమతి, దమయంతి మొదలగు కాంత లీనాడు మచ్చునకయిన గానరారు అట్టి యువతీలలామలకుఁ బతియే ప్రత్యక్షదైవము పతిసేవయే మహాభాగ్యం పతితోడి దుఃఖమే యానందము, పతితోడి కష్టమే సుఖము ఇక నేఁటి స్త్రీలు స్వతంత్రచిత్తలు వారు యుక్తాయుక్తముల నరయరు, ధర్మాధర్మములను వెనుదీయరు తమ కామోద్రేకముం బాపుకొనుట కెట్టి తుచ్ఛకార్యముకయిన ముందంజేయుదురు. కులముం బుగ్గిసేయుదురు, గౌరవమును మంటగలుపుదురు, కీర్తికిఁ గళంక మాపాదింతురు.

చారు—(తనలో) అయ్యయ్యో! ప్రాణేశ్వరుం డిటులనుటకారణమేమి నేను బరిణయంబయినపిమ్మట నింతదనుక బుట్టినింటనుండుటచే నిట్టు లన్యాపదేశముగ జెప్పుచుండునా? నా వర్తనమును శంకించుచుండెనా? (ఆలోచన మభినయించి) ఆ ఆ దేటిమాట నా హృదయాధికారుడు నన్నేమి సందేహించును? త్రికరణశుద్ధిగా నేను తన్ను బ్రేమించుచున్నానని గ్రహింపలేడా? గ్రహించియు నవిశ్వాసమును బూనునా? (కొంచెమాగి) ఒకప్పుడు శంకించిన నాకేమి? నా నిర్దోషితత్వమును, నా నిష్కళంకవర్తనమును నా పవిత్రజీవనమును, నా ప్రియునకుఁ గాళికాదేవియే యెఱిగింపగలదు. పాపమున్నచోట భయముండును. నిప్పున్నకడ కాలును. (ప్రకా) దేవా! పతివ్రతలగు స్త్రీలెల్లవేళలయందు నుందురు. పురాణప్రసిద్ధిలగు కాంతలు లీనాడు గోచరింపరు కాని వారియడుగజాడల విడువక, వారి సుపవిత్రచరిత్రంబులను స్మరించుచు, వారిని మార్గదర్శులుగ భావించి, లలితవర్తనములంబాయక, కీర్తిని పెంపొంచు సుందరీమణును లేవేళలందు నుందురు. తమ కీరహస్యము తెలియదా? సూర్యచంద్రులు తారలు మున్నగునవి మానసంబున బొడసూపకున్నను లోకమునకు నష్టముండకపోవచ్చును. కాని పతివ్రతలు లేకున్న భూమ్యాకాశంబులు నిలువవు. చతుర్దశభువనంబులు తల్లడును.

జయ—(తనలో) ఆహా! నే నెంతయదృష్టవంతుఁడను సకలధర్మాధర్మము లెఱింగిన సాధ్వీమని భార్యగా బడసితిని. ఇఁక నాకుఁ గావలసిన దేమున్నది? (ప్రకా) కాంతా! నీ మాటలు నాకు నవ్వును గలిగించుచున్నవి. ఏలనందువా? ఈ కాలములఁగూడఁ బతివ్రతలున్నారనుచున్నావు, భర్తనొల్లక పరపురుషుని సాంగత్యమభిలషించు కులటలున్నారట సమంజసము పుట్టినింట నేండ్లతరబడిపడియుండి భోగలాలసలై దుష్కృత్తు లాచరించు దుష్టస్వభావులుండిరను సత్యము. కాని కలియుగంబునా సాధ్వీమణులా!

చారు—(తనలో) అకటా! ఈ మహాత్ముకిట్టి యవిశ్వాసమెందులకుఁ గలిగినదో కదా!

జయ—(తనలో) ఈమెతో నించుక సేపట్టె మాటాడెదను (ప్రకా) యువతీ! ఒకమాట స్త్రీలకు సహజమగు పాపభీతియు లోకభీతియు నుండవలయును. తా మొనరించు కార్యములకుఁ దమ యంతరాత్మయే సాక్షీభూతమని వారు భావింపవలయును. భర్తయు, నత్తమామలు జూడలేదుకదాయని యపమార్గానుసరణమునకుఁ గడంగరాదు. వివాహానంతరము మూఁడు సంవత్సరములు నీ విచ్చోటనుంటివి కదా! ధర్మావలంబనమునకే పూనితో దుష్పథము నైనట్టితో ఎవ్వరు చూడగలరు? ఆ మంచిచెడ్డలకుఁ గీర్త్యపకీర్తులకు నీవే బాధ్యురాలవు గదా!

చారు—శ్రీహరీ. (అని చెవులు మూసుకొని తనలో) అయ్యయ్యో! నా బ్రతుకేలకాల్పనా? ఎవని త్రికరణశుద్ధిగఁ బ్రేమించుచుంటినో, ఎవని దైవముగ భావించుచుంటినో, ఎవని పాదసేవయే దైవసేవయని విశ్వసించుచుంటినో, అట్టి నా నాథునకు ప్రాణేశ్వరునకు నా పాలిటిదేవునకు హా! నాయెడల నవిశ్వాసమా? అకటా! ఇక నేనేమి సేతును? ఇంతదనుక జనసామాన్యముగ వచించుచుండెననియే తలంచితిని. ఇపుడాతని హృదయము నాకుఁ దెల్లరివయినది, ఇవు డేది కర్త

వ్యము (ఆలోచన మభినయించి) కర్తవ్యమున కేమున్నది? నా నిర్దోషిత్వమును వెల్లడించి నాథుని పదపంకజంబులపైబడి ప్రార్థించుటయే. (ప్రకా) దేవా! ఈ దీనురాలి సన్యాపదేశినిగా శంకించి నొప్పించుట మీకు భావ్యమా?

సీ. తలపలే దెన్నఁడు దైవమ్మునయినను
  బతియే దైవంబను మాట నెఱిఁగి
సేవింపలే దెపుడు శ్రీవల్లభునైనఁ
  బతిసేవ యధికమన్ మాట నెఱిఁగి
అరలే దెన్నండు మురళిమోహన కృష్ణుఁ
  బతిని దర్శింతునన్ వాంఛచేత
జపలే దెన్నండు సత్సాత్రవ్రతములఁ బా
  తివ్రత్యమహిమను దెలుపకున్న
గీ. నాథ! ముప్పొద్దులందు మనంబునందుఁ
ద్రికరణంబులచేతను దృఢతరముగ
భవ్యభవదీయ పాదపద్మములదక్క
నన్యమెంచి యెఱుంగనే నమృతమూర్తి.

ఈ నా నుడి విశ్వసింపుడు ప్రాణేశ్వరా! వివాహమయినప్పటి నేను పుట్టినింట మూడేండ్లవరకు నున్నమాట వాస్తవమే మీరు చెప్పిన చొప్పున నీలోపునఁ బాపభీతియు, దైవభీతియు లేక నే నేదేని దుష్కృత మాచరించియుండిన నయ్యది మీకుఁ దెలియకపోవచ్చును మాటయు నుచితమే కాని ప్రాణప్రియా! దేహధారుల వర్తనము నరయుటకు సాక్షులెందరు లేరు. సర్వకాలసర్వావస్థలయందు బ్రతిప్రాణి నంటిపెట్టుకొని విడువకయుండుచాయ యొకసాక్షిగాదా? భూమ్యాకాశములు సూర్యచంద్రులు నక్షత్రములు మున్నగునవి ప్రాణికోట్ల కృత్యముల నరయుచుండునా! మనుజుడు వేరొకమనుజునికంట దుమ్ముజల్లలేడు గదా! స్త్రీ తెలివిమాలి మూఢాత్మయై వేరొకస్త్రీని వంచింపఁగలదు

కాని సర్వసాక్షియు, సర్వవ్యాపకుండును, సర్వేశుండును నగు భగవంతుని వంచింపలేదుకదా! ఈ లోకమున రాజోద్యోగియగు న్యాయాధిపతి మోాల ననత్యమాడినను ఊర్ధ్వలోకమున ధర్మస్వరూపుండగు దండధరుని సమ్ముఖంబున నసృతవాదంబాలదుగదా! ప్రభూ! మీా కెఱుంగని ధర్మములేమున్నవి నేను నిర్దోషిని. నిష్కపటను, నిష్కల్మషను, పునీతను మఱియు

సీ. పతిమాట రతనాల పైడిమూటఁగ నెంచి
సత్కీర్తి వాంచించు చానవగుదుఁ
బతిసేవయే మహాభాగ్యమంచుఁ దలంచి
మంచిపేరునుగోరు మగువనగుదుఁ
బతినామ పఠనంబె పాపభంజనమని
యెంచి గౌరవమంచు నింతినగుదుఁ
బతి దివ్యదర్శనభాగ్యము నాశించి
సంతోషమునుబొందు సాధ్వినగుదుఁ

గీ. అన్యపురుషుల గన్నెత్తి యరయలేదు
నిన్నుఁ దలఁపక నిముసమ్ము నిలువలేదు
దేవ! యనుమాన మేల నీ దీనురాలిఁ
గరుణఁ బాలింపఁదగు వేఁగ దొలఁగి శంక.

హృదయేశ్వరా! మీా యాజ్ఞం దలందాల్చి, మీాకుంగల సందేహమును నివారించుటకుగాను ప్రజ్వలితాగ్నిజ్వాలలబడి మ్రగ్గనున్న సంసిద్ధురాలను సముద్రమున మునిగి రంగదుత్తుంగ తరంగ భీషణ ఘోషణములసమయమన్న నీక్షణమయటులొనరింతును హాలాహలం బమృతమువోలె హితంబుఁగ ద్రావుమన్న నానుదీయును. దేవా! శంకను విడువుడు. ఆ కాళికాదేవి పాదములసాక్షిగాఁ జెప్పుచున్నాను. మీాకంటె నాకధికు లన్యులేరు. నమ్ముడు నమ్ముడు (అని పాదములకు మ్రొక్కుచున్నది)

జయ—(తనలో) అయ్యో! మందభాగ్యుండనై యకారణంబు నా ప్రియురాలి మనస్సు నిట్లు నొప్పించేతినే? (ప్రకా) ప్రేయసీ! ప్రేయసీ!

గీ. ఏను నీదు పాతివ్రత్య మిద్ధమనుచు
నీవు సాధ్వీశిరోభూషణంబవనుచు
నెలఁత? యెఱుఁగుదు నెఱిఁగియు నిప్పుడకట!
కుంద జేసితి నీదగు డెందమిట్లు.

సాధ్వీ! నన్ను మన్నింపవలయును నీవు విద్యావతివి గుణవతివి, నీవు పలికిన పలుకులెల్ల ధర్మశోభితములు న్యాయసమ్మతములు. నీ హృదయమును శోధించుటకై యీ గతిఁబల్కితిని. నీవు చెప్పినచొప్పునఁ బతివ్రతలు లేకున్న భూమండలము నిలువదు. లోకములోఁగల నాతులందరుఁ బతివ్రతలు కాని యిట్లు కులటలుగారు నన్ను మన్నింపుము. నీ వన్యథా భావింపకుము.

చారు—దేవా! ఆహా! నే నెంత ధన్యురాలను? నే నెంతయు దృష్టవతిని! త్వదీయ ముఖసందర్శనభాగ్యంబుతోఁ బటుంగ్వదీయ కృపాంగానలోకమ్మునకుఁగూడఁ బాత్రురాలనయితిని.

జయ—ప్రియసీ! చూచితివా?

సీ. భానుండు శ్రమజెంది వార్ధిలో మజ్జన
మాచరింపగనదే యరుగుచుండె
సాంధ్యరాగమ్ములు సంతోషసంధాయ
కమ్ములయి వినువీధి క్రమ్ముచుండె
అండజసందోహ మలసియానమువాని
యారావములఁ గూండ్ల జేరుచుండె
మలయమారుతమెల్ల వనభూమి ప్రియమయ్యె
ప్రాణికోటికి సుఖప్రియమయ్యె

గీ. సవతి! యత్యంతమోదమ్ము నందడెంత
మొక్కపరిని యారామంబు నోపదీఱ
జూచిన త్తడా రారమ్ము చోద్యమెసఁగ
బరువముఁలచేత నొవంత మాయమగును.

చారు—దేవా! మీ యభీష్టబీడేరుగాక? నేను నంసిద్ధురాలను

జయ—ప్రియసీ! ప్రకృతిసౌందర్యము నభినందించుట కెవరి తరము?

గీ. బాలభానుప్రమోల దీపముల వేల
నెమలిఁగని రంగువేయంగబోడఁగ నే
సర్వసృష్టియు నీశ్వరు శక్తిజాటు
దానమించిన శక్తి వేఱొండు లేదు.

ప్రకృతిసౌందర్య మిప్పట్ల వర్ణనాతీతముగనున్నది కన్నులపండు వొన రించుచున్న యుద్యానిం గనఁబోవుదము రమ్ము.

చారు—చిత్తము. (ఇరువురు నిష్క్రమింతురు.)

(తెర పడును)

నాలుగవ రంగము—శయనాగారము.

ప్రవేశము—జయపాలుఁడు - చారుమతి.

చారు—(తనలో) ఆహా! చంద్రోదయమున నుప్పొంగు వాల కడలివలె భర్తృసందర్శనము లభించినంతనే నా హృదయ మెంతగా నుప్పొంగినది. సత్యమగు సౌఖ్యమిదియేకదా! (ప్రకా) నాథా! ఏవస్తు వెచ్చోట నందుండవలయునో యట నున్నపుడేకదా రాణించును. త్వదీయ పవిత్రపాదపద్మముల నాశ్రయించుకొనియున్నపుడే నా జన్మ ము ధన్యమగును. అబ్బా! ఈ మూడుసంవత్సరములు నే నెట్లు గడపి తినో ఆ పరమేశ్వరునికే యెరుక నా యిలవేల్పగు కాళికకే యెరుఁగ ఎట్టులో యమ్మహాదేవి కృపాకటాక్షమువలన నేఁటికి నావంత తీరినది• మిమ్ములను దర్శింపగఁటిని.

జయ—(దగ్గఱకుఁదీచి) ప్రియసీ! అన్యోన్యానురాగపాశబద్ధులగు దంపతు లనుభవించు సౌఖ్యము నిర్వచనీయమయినదికదా! అనుకూల దాంపత్య మమరియున్న గృహములో నానందలక్ష్మియనునది తాండవ మాచరించుచుండునుగదా! హృదయేశ్వరీ అనన్యరూపలావణ్యా తేజోవిరాశివి, గుణవతివి, వినయవతివినదు నీవు నా కర్ధాంగివగుటచే నేను ధన్యుండనయితినిగదా!

సీ. అనుకూలవతివైన యర్ధాంగి యమరిన
దేహతాపంబెల్లఁ దీఱిపోవు
దారిద్ర్యవశమున దాపురించెడు కష్ట
ములు మానసంబును గలచలేవు
విధిచోదిత క్రియావిశ్వాస ముదయించు
ధర్మమార్గంబునఁ దనరుబుద్ధి
పాపకార్యంబుల నోపకుండును మది
పుణ్యసత్కృతులన్న బొంగుచుండుఁ

గీ. నబల! లోకములందు నధికమైన
ప్రేమఁజూపుచు మెలఁగెడు వెలఁదియున్నఁ
బురుషుఁ డానందవార్ధిని మునిఁగి తేలు
చుండు నిరతంబు హాయిగా సుఖములందు.

చారు—మనోహరా! ఈ నాటికిన మీ దర్శనభాగ్యము నాకు లభింపకున్న నేనేమయి యుండుదాననో!

జయ—ప్రేయసీ! నేను నినుజూడ రాకుండుటకు, నిరాదరణముగాని, ప్రేమలేమిగాని, కారణముగాదు నేను ముఖ్యములగు కార్యములందు మునిగిపోయి దేశాంతరము లేగితిని. అందుచేత రాఁజాలక పోయితిని. సాధ్వీమణివగు నిన్ను వియోగపరితాపములఁ గుందజేసిన యీ దీనుని మన్నింపవలయును. (కౌగిలించుకొనును)

[12]

చారు—నాథా! మీ[illegible] నేను మిమ్ములను మన్నిం
చను? ఏ[illegible]? నా భ[illegible] చరణ కమలసేవను
బొంద లేక పాపవృత్తిచే [illegible] నంతయు [illegible] పొందినమాట వాస్తవమే!
దాని ఫలితమెల్ల నేను మీ [illegible] కతంబునఁ దీరినది. ఇపుడు
నేను నిశ్చల [illegible]నంద మనుభవించుచున్నాను (కొంచెమాగి) నాథా!
వనవిహార[illegible] గనుచు బడలియుంగుట విశ్రమింపుఁ డించుక
సేపు పానుపు లో[illegible].

జయ—(పండుకొనుచు) ప్రియసఖీ! ఈ మంచముక్రిందనున్న
మూటను[illegible] తాకకుము నేను నిద్రపోయెదను. (నిద్రించును)

చారు.—(తనలో) ఆహా! భర్తృసాన్నిధ్యముం బడిసిన పడంతు
లేకదా భాగ్యశాలినులు.

గీ. భాగ్యమున్నను లేకున్నఁ బడతి కెపుడుఁ
ప్రాణనాథుని పాదపద్మముల చెంత
[illegible] మొనరించి యతని ధ్యానములందు
[illegible]ఖములం గాంచుట సుఖకరమ్ము.

గీ. భర్త మగువకు దైవము బండితుండు
కాకపోయిన రూపింపఁ గాకయున్న
వానినే దైవముగ నెంచి [illegible]
సతి యె [illegible]లోకములయందు సాధ్వియగును

ఆహా! రూపజితమారుండును గుణరత్నాకరుండును సద్వంశసంజాతుం
డును అపరప్రాక్రమోపేతుండును మహాతేజస్వియునగు నిట్టి సుక్షత్రి
యోత్తముని భర్తగాఁ బడయుటకు గతజన్మంబున నే నెట్టి సుకృతంబు
గావించితినో కదా! (కొంచెమాగి) ఏమి? నాథుడు నన్నీమూటను
విప్పవలదని హెచ్చరించినాడు. అందేముండును? (ఆలోచించి) ఏమో
ఏముండునో! ......ఏమున్న నాకేమి! ఆయన తాకవలదన్నపుడు
నే నెందులకుఁ దాకవలయును. ఆఁ! అదేటిమాట? అందేమున్నదో

చూచినంతమాత్రాన దప్పేమున్నది? పరిహాస[illegible] డిట్లనియుండును. నిజముగా నా కొఱకే నిరయోగి యొక పువ్వు దెచ్చి యిచటఁ బెట్టియుండును. అదేమో చూచెదగాక! (అని [illegible]బడియున్న మూటను విప్పిచూచి) ఆహా! ఇదియేమి? ఎముకలవలె నున్నవే! (ఆశ్చర్యమభినయించుచు) ఈ [illegible] ఎముకలమాత్రము [illegible] నుంచుకొనుటా? ఎముకలు కావచ్చును స్పర్శించి చూచెదఁగాక! (అని కుడిచేతితోఁ దాకుచున్నది. వెంటనే యందుండి జయపాలుఁడు లేచును. ఆమె భయభ్రాంతయై పార్శ్వమున నిలువఁబడును)

జయంతుఁడు—(నిద్రించుచున్న జయపాలునిం జూడకయే, క్రోధముతో) ఓసోరి దుర్మతీ! చండాలుడా! పాపాత్ముఁడా! నేను నిద్రించు తల్పమునుండి నన్నుఁద్రోసి నా భార్యను బొందఁగోరితివా?

ఉ. ఎవడవురోరి నీవు వ్యా[illegible] లబ్ధ జేరి నా
వవుర! మదీయఖడ్గమున న్యాయము, ధర్మము, నీతిపద్ధతిన్ గా
యవినయకార్యనిర్వహణ మాచరణం బొనరించునట్టి నే
జనఁదొలగింతు శిక్షయును [illegible] దుర్మదాంధుడా.

(అని ఖడ్గముచే జయపాలుని నఱుకును)

చారు—(దుఃఖముతో గుండెబాదుకొనుచు భర్త శరీరముపై బడి) హా! నాథా! హా ప్రాణేశ్వరా! ఎంతపని జరిగినది! ఏమి యీ విచిత్రము ఏమి యీ దారుణము! అయ్యో! ఇంతకు నీ కిట్టి దుర్మరణమా?

జయపా—(నలుదిశలఁ బరికించి యాశ్చర్యముతో) హా! ఏమిది ఇది నేను శయనించిన శయనాగారము కాదు ఆ గది యింతవిశాలమయినది కాదు. ఆ కుడ్యములు వేఱు. ఆ పటములు వేఱు ఈ గది వేరొండనుట నిక్కమము (ప్రక్క దుఃఖితయైయున్న చారుమతిం జూచి యాశ్చర్యముతో) అయ్యయ్యో! ఏమిది! ఈమె యెవతె నా భార్యయగు పద్మావతి కాదా!......కాదు. కాదు ఆమె ముఖముకంటె

ఈమె ముఖము తేజోవంతమై షోడశకళాపరిపూర్ణుఁడగు చంద్రుని చందమున నీపడించుచున్నది. ఆమె కనుదోయికంటె నీ యువతి కనుగవ శాంతశోభితమై కాంతులు వీచుచున్నది. ఈమెలో పవిత్రత యుట్టిపడుచున్నది. పాతివ్రత్యము తొంగిచూచుచున్నది. మూర్తీభవించిన సద్గుణపుంజముఁబోలె గాలుచున్న యీ సాధ్వీమణి చంద్రసేనహృదయేశ్వరియగు ప్రభావతియా! భ్రమించితినే! అన్నన్నా! ఎంతపనిచేసితిని? ఈ నిర్భాగ్యుఁడెవఁడు? వీనిని క్రోధావేశముచేత వధించితినే? ఈ యువతీలలామ కీతఁడు ధవుఁడై యుండును. అందుచేతనే ముందు వెనుక లరయక నా కత్తికి బలియైపడిన యీతనిపైఁబడి కంటికి మంటికి నేకధారగా నేడ్చుచున్న దీమె? (పరికించి) హా! ఏమిది!

సీ. ఎవ్వాని నే నెప్పు డెల్లవేళలయందు
 నిజసఖుఁ దలఁచుచుండి మెలఁగినానో
ఎవ్వాని స్నేహంబు హితకరంబయి నన్ను
 మోహాబ్ధిని దేల్చి ముంచుచుండె
ఎవ్వాని దుష్కృతి పొక్కినారసి క్షీర
 నీరంబులపగిది నెఱసి తెప్పుదు
ఎవ్వానితో నెలమూలి కతంబున
 వైరంబు వనసీమఁ బ్రబలమందె
గీ. అట్టి సుగుణాలవాలుండు అమలవర్త
నుండు కల్మషరహితుండు దండిగుణుఁడు
నాదు ప్రాణాధికుండు దా నాదుప్రియుఁడు
ఇతఁడు జయపాలుఁడేయగు, నేమి వింత?

అయ్యయ్యో! నేనితని పడకటింటిలో కేల్లి వచ్చితిని ఆనాఁడు నేన్వే మూలమునఁ గలిగిన విరోధమును గారణంబుగా గొని నేనీ పూర్వపు స్నేహమును త్యజించితినే? త్యజించి యన్యవారింటికి కేగితినే? ఇది మొదలితని ముఖమునయినఁ జూడలేదే! నాటిరాత్రి నా భార్యయగు

ప్రభావతితోఁ బక్కం జేరి సరససల్లాపంబులాడి పిమ్మట శయనించితిని గదా! అట్టివాడ నే నిక్కడ కేల వచ్చితిని? అబ్బబ్బా! ఈ సమాచారము చరిత్రమున కర్థమున్నదా! ఇది నాకు స్వప్నావస్థయా! జాగ్రదవస్థయా ఉన్మాదవస్థయా! హా పరమేశ్వరా! దీనబంధూ! కరుణాసింధూ!

సీ. పడకటింటను వీడి భార్యను విడనాడ
  యేరీతి వచ్చితి నెవ్వనిచే నేను
శయ్యాతలం బొందుఁ జనినది నా భార్య
  కనుపింప దేమి యీ కర్మమయ్యొ
వేశ్యమూలంబున విడిచిన జయపాలుఁ
  గనఁబడె నిక్కడ కారణమున
ఎవరు తెచ్చిరి నను నే చెప్పుమాయ ఈ
  చోద్యంబు గనుఁగొనఁ జూడఁజాల
గీ. స్వామి! దైవమ! రక్షింపు మాపుడ నగు
నీదు దాసుని నపుడు మున్నిట్టి పుణ్యమయ్య
సర్వ మెఱిఁగింపు ఈ మాయ సరణిఁ దెలుపు
పాపవతులు నిల్వఁజాలవు పరమపురుష

చారు—(గద్గదస్వరముతో) హా! నాథా! హా సౌందర్యజిత కామా! హా సకలసద్గుణాలవాలా. మూడుసంవత్సరములనుండియు దొరకని నీ సందర్శనలాభము నేడు దొరికినదికదా యని సంతసించుచుం డగా నింతలో నీ యుపద్రవ మేమి? (జయంతుని జూచి) అయ్యా! చూడగా నీ వొకయుత్తమ క్షత్రియునివలెఁ బొడసూపుచున్నావు నా నాథుని నీ వేల నిష్కారణముగా నీ నిశితఖడ్గమునఁ దెగ వేసితివి? ఇట్టి యత్యాచారము గావించుటకు కారణమేమి? నీ చరిత్ర మెఱిగింపుము

జయం—(చేతులు మోడ్చి) తల్లీ! నీ కిదె నమస్కారము. సత్యమును జెప్పుచున్నాను వినుము. నేనును నీ నాథుండగు జయపాలుం డును బరమమిత్రులము. పుట్టినదాది యొక కంచమునఁ గుడిచి యొక

మంచమున శయనించి. క్షీరోదకంబులగతిఁ గలసి మెలసి మెలంగితిమి కాని, కోపావేశ కారణమున నేనీ యనఘుని స్నేహమును నిరాకరించి, శ్వశురగృహమున కేఁగితిఁ ఇట నాభార్యయగు ప్రభావతితోఁ గూడ శయనాగారమున నిద్రించితిని ఇప్పుడు నా కేమియుఁ దెలియదు ఏమియు బోధపడుటలేదు. నే నెందులకిక్కడకు వచ్చితినో గ్రహింపఁజాలకున్నాను. లేచి చూచి యియ్యది నేను నిద్రించు తల్ప మేయనియు నీతఁ డెవ్వఁడో సాహసించి లోనఁ బ్రవేశించి నాఁడనియు దలంచి యుక్తాయుక్తములెరయక నీనాథుని జంపితిని దారుణహత్య గావించితిని మిత్రఘాతకుండ నైతిని ఈ చిత్రసంఘటనమును జూడగా నాకు తల తిరుగుచున్నది. దేహము కంపమెత్తుచున్నది ఆపాదమస్తకము భయముచే గడగడ వడకుచున్నది తల్లీ!

సీ॥ ధవువీర్యము వహించి నవమాసములు మోసి
కని పెంచినట్టి నా జననియాన
బాలమాదిగ నన్నుఁ గరము మోదమ్మున
సాకిన నీ పతి చరణయాన
సర్వసాక్షియన సర్వేశ్వరుని దివ్య
పాదపద్మంబుల ప్రీతిభయాన
ఎవ్వేళ మనుజులకు నెడఁబాయక చరించు
తగుసాక్షులయిన భూతములయాన

గీ. తల్లి నేను చెప్పినదెల్ల సత్యమగును
సందియమును మాను మీ స్వాంతమందు
వలసి చంపఁగలేదు నీ ప్రాణవిభుని
దుడుకుదనమున జేసిన దోషమిద్ది.

చారు—(తనలో) ఆఁ తెలిసినది ఈతడు తనభార్యతో నిద్రించియున్నతరిని ఏకారణముచేతనో యెవ్వనిచేతనో హత్య గావింపఁబడియుండును. ఇప్పుడు నానాథుండు దనకుగల మిత్రవాత్సల్యమును

ఎదుపక, విడువలేక నీనియమ్మకలను సంగ్రహించి, మూటగట్టుకొని మెల్లపుడు తనకడ నుంచుకొనుచున్నాఁడు. అందుచేతనే నన్నుగాసిని విప్పవలవని హెచ్చరించినాఁడు నాఁడు కాళికాదేవి నాకుఁ బ్రసాదించిన వర ప్రభావమిది! దాని మూలముననే నేను నీవు వేయమాటలను స్పృశించినంత మాత్రముచేత నీవిఁడు ప్రసన్నుఁడవైయున్నావు! ఇఁక నేను పగలుఁ బోగలనేఁడు నానాఁడు శరీరమును స్పృశించి నే యను గ్రహించిన వరప్రభావము వలన బ్రతికించుకొనుచున్నాను. (అంజలి మోడ్చి కన్నులు మూసి)

గీ॥ తల్లీ! కాళికా దేవి! నీ దయను నెల్ల
ప్రాణకోటులు మనుచుండె వసుధయందు
మూఁడు మూర్తులుఁ గన్నట్టి మూలమీవు
భవ్య భవదీయ శక్తిని నే నందునేను

గీ॥ వర్ణనాతీతమౌ దయ బాఱుపి నన్ను
దాసురాలిగ భావించి యే సుజనుల
కలవిగానట్టివరశక్తి నతులగ నొ
సంగినావు నీ పేరిమికి శ్లాఘ్యమగుచు.

గీ॥ నీవొసంగిన వరశక్తి నీ మహిమను
భావు బ్రతికింపఁ గల్గితి ప్రాణనాథు
నట్ల నిద్రమేల్కొంచెదు నటులఁ జేసి
జేసి నన్ననుగ్రహముసఁ జేయుమమ్మ.

(అని జయపాలుని శరీరమును దాఁకుచున్నది)

(అప్పుడు నిద్రనుంచి మేల్కాంచినట్లు జయపాలుఁడు లేచును)

చారు—(సంతోషముతో) ఆహా! ఏమి నా భాగ్యము

జయపా—(జయంతిని జూచి భయముతో) హా! ఏమిది! నీవు జయంతివఁట నా!

జయం—(భయముతో) నీవు జయపాలుఁడవా!

జయ—నీ వెట్లు బ్రతికితివి ?

జయం—నీ వెట్లు బ్రతికితివి ?

జయ—(ఆశ్చర్యముతో) ఏమి ? నేను నాభార్యయగు చారుమతితో శయనించిన గది కాదాయిది ?

జయం—నేను నాభార్యయగు ప్రభావతితో నిద్రించిన గది కాదాయిది.

జయ—నిన్న నీ భార్య హత్యచేసిన దికాదా !

జయం—నిన్న నేనిప్పుడు సంహరించితినిగదా !

చారు—(తనలో) తెలిసినది. ఈరాకుమారుండును నిద్రించుతరి భార్యచే వధింపబడినాడు (ప్రకాశ) నాథా ! ప్రశాంతులై యుండుడు వ్యాకుల భావమును విడువుడు

జయసా—ప్రేయసీ ! ఈతడు మృతుడయిన వాడెట్లు పునర్జీవితుండాయెను

చారు—నాథా ! మీరొక మూటను మంచముక్రిందబెట్టి నిద్రించుటకు ముందు "దానిందాకవలదు" ని నాతో జెప్పిరి. కాని స్త్రీ చాపల్యంబున సందేహమున్నదో చూతమని దానిని విప్పితిని. అందున్న స్థూలాండముటంజూచి నా స్తనముతో స్పృశించితిని మున్నొకప్పుడు కాళికాదేవి నాయందమిత వాత్సల్యముతో నొసంగిన వరప్రభావంబున మృతులగువారు నాచే ముట్టబడినంతనే పునర్జీవితులగుదురు. అద్దాన నితండు బ్రతికినాండు నిద్రనుండి మేల్కాంచినట్లు లేచినాడు పిమ్మట జరిగిన విషయములను వీనినుండియే తెలిసికొనుడు.

జయం—(తనలో) తెలిసినది నిద్రితుండనైయున్న సమయమున నన్ను నాభార్య సంహరించియుండును ఈతండు నాయందలి ప్రేమచే నెట్టులో నా యస్థికలను సంగ్రహించినాడు ఆహా ! ఆమె మహాసాధ్వి గదా ! ఈమె కృపాకటాక్షము వలనం గదా నేను నేడు

బ్రతికితిని. (ప్రకా) మిత్రుడా ! నేను దుర్మార్గుండను—మూఢుడను—యుక్తాయుక్త పరిజ్ఞానశూన్యుండను — ఇప్పటి మహాదేవియొక్క పరప్రభావంబు వలన జనిపోయినవాడను బ్రతికితిని బ్రతికిన వెంటనే ఈమెను నా భార్యగా దలంచి నిన్నన్యపురుషునిగా నెంచి కనువిప్పి చూడకయే ఖడ్గముతో నిన్ను సంహరించితిని పిమ్మట నీమహాసాధ్వి తన వరశక్తి వలన నిన్నుగూడం బునర్జీవుం జేసినది. మిత్రుడా ! ఈ పతివ్రతామ తల్లివలన మనమిరువురము కూడ జీవింప గంటిమి. ఆహా! మును దెప్పుడో సావిత్రియొక్క పూతచరిత్రమును వింటిమి. కాని నేడీమె కావించిన మహత్కారమును గన్నులారం గాంచితిని (చారుమతి పాదములపై బడి) తల్లీ !

గీ॥ చచ్చిబ్రతికితి నీవగు సత్కృపాక
టాక్ష వీక్షణమున నేఁడు యువతి సీ
తాది భామినులయిన సతులు కాని
పూత కార్యంబు సల్పితి మాత నీవు.

సాధ్వీమణీ ! పురాణయుగంబున సీత, సావిత్రి, దమయంతి, అరుంధతీ, అనసూయ మున్నగు సుందరీమణులు అత్యంత భక్తితో దమ భర్తలను సేవించి యమేయంబగు యశంబు నార్జించుట మాత్రమే కాక అనన్యసాధ్యంబులగు మహత్తరకార్యంబు లొనరించిరి. ఒక పతివ్రతాతిలకము మృతజీవుండగు భర్తను బ్రతికించినది. ఒక కాంతామణి సర్వసౌఖ్యంబులందు త్యజించి పతితో నడవుల నిడుమలగుడిచినది ఒకపడతిమిన్న బ్రహ్మభవాదులను బాలురం జేసినది ఒక మానిని శ్రీవల్లభువంతవానిం బాషాణ మొనరించినది. ఒక యింతి యినుప గుగ్గిళ్ళను మెత్తబడ జేసినది అమ్మా ! వాకొననేల ఎందరో యన్నుల మిన్నలు మున్ను సురలకు సైతము సాధింపరాని ఘనకార్యముల నొనరించిరి. వారివలె నీవు నేడు సర్వేశ్వరునకి సైత మాశ్చర్యకరమగు సత్కార్య మొనరించితివి. ఆహా ! నీపతిభక్తి బాగడుట కాయాది

శేషునకు శక్యమా! నీపాతివ్రత్యము మాతృత్వముంగూడ జయింపగలిగిందే! అనంతమగు నీ దయావిశేషంబునం గదా మరల భూస్థలిం జేరుకొనఁ గలిగితిని తల్లీ నీఋణమెట్లు తీర్చుకొందును లోకములో నన్నము లేక యడుగ పడిపోవలెనుగా భక్ష్యములతోఁ దృప్తికరముగ భోజన మిడువారు కొందరు కట్టలకు గుడ్డలేదన్న నమూల్యములగు చీని చీనాంబరములను బ్రసాదించువా రున్నారు వసించుట కిల్లు లేదన భవనము నిర్మించు దయసేయువా రున్నారు. ధనకనకవస్తు వాహనాదు లనుగ్రహించువారున్నారు. పరిజనుల పాలిటికి నటింపఁగ పవిత్రులు స్త్రీపురుషులలోఁ జేరుకదా! జనని ఈచర్మమును నీకుఁ జెప్పులకో ఉపయోగించినను, నేను నీఋణముం దీర్చుకొనఁజాలను కదా!

చారు—తారకమారా! లెమ్ము నీవు నన్నింతగా బద్ధఁజేసి పొగడఁదగదు నీకును. నా భర్తకును బ్రాణముల నొసంగినందుకుఁగా కాళికాదేవికి నమస్కరింపుము. ఆతల్లియొక్క కృపాతిశయమే నీప్రాణముం గాపాడినది నిన్నుఁ బునర్జీవుని జేసినది. నా పసుపుఁ గుంకుమములు నిలిపినది నాకానందముం గూర్చినది త్రిమూర్తులకును సకల చరాచర భూతములకును, ఆధారభూతమగు నా జగజ్జననియే నాయెడ బ్రసన్నురాలు గానినాఁడు నాస్థితి యిప్పుడెట్టులుండెడిదో!

జయంతు—(మిత్రుఁడగు జయపాలు నాలింగన మొనరించుకొని) మిత్రుఁడా! జయపాలుఁడా! నాయవజ్ఞతను మన్నింపవలయును. నేను నీయెడల ద్రోహ మొనరించితిని నేనెంత మూర్ఖుండ యినను నీవు నాయందలి స్నేహభావమును విడువకుంటివి తుదకుఁ బ్రాణదాన మొనరించితివి లోకములో నిన్నుఁబోలిన యన్యుని నేనొకని గాంచలేను. నాపూర్వపుణ్యజన్మసుకృతంబుననే నీవు నాకు లభించితివి.

గీ॥ ఏను బాపుఁడు మూర్ఖుఁడ హీనగుణుఁడు
మంచి చెడ్డలరయక నిన్ వదలినాఁడ
నీవు నిష్కల్మషుండవు నిర్మలాత్ముఁ
డవు విడక నన్ను బ్రతికించితివి మహాత్మ.

జయపా—మిత్రుఁడా! భగవంతుఁడు కరుణాళుఁడు అమ్మహా

త్క్రమము మన స్నేహలతను విచ్ఛిన్న మొనరించి మనలను ఏకాంతమున ఖమునఁ బొందఁ జేయునా? ఆహా! నేఁడైనను కొంచెమైనఁ గానరాయనేరక క్షీణోదక న్యాయంబున మెలఁగుచున్నాఁడని యీ దేవదేవుఁ డెఱుంగఁడా? (భార్యనుద్దేశించి) ప్రియసీ! నిజపతివ్రతాత్వ ప్రభావమును వర్ణించుట కాదిశేషునకైన నశక్యముగాదు ఇంక నేనుగా నెంతవాఁడను?

గీ॥ పడఁతి నను నా సుభాగ్యంగా బడయుఁగోరి
పూర్వజన్మంబునందు నేఁ బున్నెములను
ఎన్ని చేసితినోగదా యెల్ల నేఁడు
పండె జన్మంబు సఫలమై పడఁతిగాదె

పుడమిం గల పురుషులకు గీర్తిపకీర్తులును తమ భార్యలమూలముననే కలుగును. వారు సుచరిత్రలు పవిత్ర చరిత్రలు నైన భర్త యొక్క సన్నుతికి పాత్రులగుట మాత్రమేగాక యశము సముపార్జింతురు. నీవు పుణ్యవతివి. మహాపతివ్రతవు నీనామము నిరంతర స్మరణీయము నీకీర్తి యాచంద్రార్కమును యందు నిలుచును. యర్ధాంగిగా బొందుటచే నేనును దరించితిని

చారు—దేవా! మీకీదాసురాలియందుగల ప్రేమాతిశయముచే నీమె నింతగా పెద్దసేయుచున్నారు లేకున్న నీమెలోగల విశేషమేమి; తావకీన పవిత్రపాదసేవా ఫలితమే గదా యీమె నింత సమర్థురాలిం గావించినది.

జయ—మిత్రమా! జయపాలా! నిద్రితుండనైయున్న నేను వధింపబడుటకు గారణమేమి?

జయపా—ప్రియుండా! ఆవిషయమును సావకాశముగా నెఱిఁగింతును లెమ్ము (భార్యనుద్దేశించి) ప్రియసి! నా మిత్రుని బ్రతికించితివి. నన్ను రక్షించితివి. నీకు బ్రత్యుపకారము సేయఁజాలము నీఋణముఁ దీర్చుకొనజాలము. అట్లయ్యు నీయభీష్టమెఱింగింపు మీడేర్తును.

చారు—నాథా! మీపాదసేవాభాగ్యముదక్క నాకుఁ గావలసినదేమియు లేదు. నాకది మీరు సర్వదా ప్రసాదించినఁ జాలును నాకు వేరు మనోభీష్టమేదియు లేదు అయిన నిట్లగుఁగాక!

సీ॥ పశుతులెల్లను ధర్మముల నుపసేవ
సలిపి సాధ్వీమణులను సలలితయశము
గాంచి సర్వసుఖంబులు గాంతురి గాక!
పవిత్ర పాతివ్రత్యమహిమ ప్రస్ఫురింపబడయుగాక.
జయపాలుడు ధాన్యు. [తెరపడును.

పంచమాంకము—సర్వము సంపూర్ణము

సాంగ్స్

1 జయపాలుడు—ఈవన నిజోదర సందర్శ్యమున
ఈవనసౌందర్యంబది యుచ్చరుడై | మోహంబును
గలిగించుచుండెగా ॥ఈవన॥
ఫలభారసహిత భూజములు | పరిమళ యుత పుష్ప
ములు | శుకపిక శారికాది గీతములు | మాధురి
మయ మందానిలములు | విలసిత పసనీరు
హములు గల కొలను | గల ॥ఈవన॥

2 వేశ్యవనమున ప్రవేశించి
మూసించు | నాదుమాయ | ననుబోలు వేశ్యయేది
రాజపుత్రి | మంత్రి సుతామోదము | స్నేహము
సర్వము నాశము జేసెన ॥చూపింతు)
కల్లబొల్లి ప్రేమజూపి, సర్వజనుల మోసగించి
ఏది చెలిమి కలిమివడిమాగింతును ! కనుమూ
తును | మహిమను ప్రకటింతును ॥చూపింతు)

3 జయంత జయపాలుర డైలాగ్
జయ—నీదు పాదసాక్షి | కల్లరాడనయ్యా
నామాట నమ్మనయ్యా బేలగాకుమయ్యా
కోపమేలనయ్యా
జయం—చాలు, చాలు, ఘోరా | యదార్థమిది
యోగా ! ॥చాలు చాలు॥

పిలిచి వల్లగింజలోన బియ్యపుగింజయు
నుచు తగపల్కెనట యిచు వచించదేరా
ఫలమతీ చాలుచాలు॥
మోసకాడవౌరా స్నేహమొసగినావా! వగ
లాడికొంకా ॥చాలు చాలు॥

జయ:—అసత్యమాడను నాడేగాను । యథార్థమే
వచించితిక ॥అస॥
చిన్ననాటనుండినీవు । నన్నెరుగవా
నాడెజెప్పి నన్నునేను మోసగించావు
మాయలాడి । మోసకాడి । నేస్య
ఈకలి బలికెనంటే । చింతనాకు గూర్చెదే
చెలిమి మాని పోయెదే ॥అసత్య॥

4 జయపాలుడు—జయంతుడు తన్ను నిరాకరించి వెడలిన పిమ్మట

ఎంతమాయలాడి । కాంతా
మైత్రి చాలుచె । మంతినమని । సంతరమా
స్యము లేకున్నను ॥ఎంత॥
చింతనెట్లు బాయగలను । నామిత్రుని కా
వంతయు నమ్మ ముసగించవలదాయె ॥ఎంత॥

5 జయపాలుడు—సన్యాసి వేషధారణమునకు పిమ్మట

ఏగతిపరితాపము నేబాయగలను ! నే ॥నేగతి॥
మిత్రుడు నను నొల్లడాయెగా!
చీని చీనాంబరములు । వెలగట్టరాని భూష
ణములు । పోయి తుదకు జోగివేషమబ్బె
గా ॥ఏగతి॥

6 మేదరివాడు

రాసోరిగుంటా! నిను నూత్తెమంటా ।రాసోరి॥
సందకాడవత్తానని । నరిగున । నాకాడ సెప్పి
జాగు సేసినావె । పింజారిగుంటా!

పట్టియెదురుబడ్డగోడ । నెచ్చెలియ నెత్తురికారు
వీపుచిట్లకోడ తాను ॥రాపోరి॥
మదనయ్యా । దయలేక । భగ్నమని, నావాళ్ళు
నుంజా పెదుతుండాడు ॥రాపోరి॥

7 జయపాలుడు—తనమిత్రుని భార్యభర్తనుజంప సెంకించుచున్నప్పుడు
ఎంతకయిన తగుదువే! ఘాతకీ! నీ ॥ఎంత॥
పరపురుషుని పొందుఁగోరి
పరమగుణవంతుడైన । భర్తను జంపజూచితే ॥ఎంత॥
అకటా! నినుబోలు స్త్రీలు । ఈధరణి లేరనుట
నిజము । సద్వంశంబు బుగ్గిసేసి । దుష్టకార్య
మునకుఁదొడఁగి
నేరంగఁడి బట్టినావు ॥ఎంత॥

8 కారాగృహమందున్న జయపాలుఁడు
విధి విధానములను ॥దాట శక్యము గాదయ్యా ॥విధి॥
ఘన్నమానముఁ బోయినంత
పాపమెనగు వచ్చెనిట్లు ॥విధి॥
సకాలం పురంబు ములను । చేయ నేరనుట తప్పు
అబలలు కాదు వారు సబలలె ముమ్మాటికి ॥విధి॥
మిత్రునిమరణముఁ దప్పింపఁగ నేఁబోవఁగ
చెట్టలింకెంబుట్టెనిట్లు । శృంఖలములు దాపురించి ॥విధి॥

9 వీరసేనుఁడు తన సహోదరిని చర్యలంగనిపుట్టి
కష్టగిట! హృదయ కఠోరంబా ఈవార్త ।కట।
వినులవివనోపను । కన్నులఁగలంజాలను ।కట।
క్షత్రియత్వమడుగంటఁగ । సద్వంశంబు తునమాట్టెఁగ
నీచుఁడైన సోదరి సాం । గత్యము పొందెనసహోదరి ।కట।

10 రాజు తన కూతుచర్యను దెలిసికొని
ఎంత ఘోర మెంతఘోర । మాయెగా ।ఎంత।
సుంతయైన నీతిలేక ।జాతిగాని జాతి వాని

పొందుగోరి రాచకుటుము | పాగు సేసే సిగా..కసి |ఎంత|
సాటివారిలోన మెలగు | తెల్ల లింక
రాచవారి పుత్రియిట్లు | చేసెనసరా
కర్ణకఠోరమైన వార్త | చెవులంబడిన క్షణమందునె
అసువులు తనువువీడి | ఎగిరిపోవు |ఎంత|

11 మేదరి తన నేరము నంగీకరించుట
తప్పుసమించుబాబు | రోసారి |తప్పు|
ఈవిన్న దేనాకు | మనసొగ్గ జేసింది
గడ్డివేడతిని పాడూబని | సేశాను |తప్పు|
నీటూసుుంచెత్తారో | పాలాముంచెత్తానో
అద్దాన్న పెడవాను ! నేనద్దాని పెద వాను |తప్పు|

12 జయపాలుని భార్య చారుమతి
పతిపాదసేవ | భాగ్యకరముగా |పతి
నిరతముగనిజ ప | తి నామస్మరణంబు
లవనిసెడు సుదతికి కొ | రంత లేదు నిజముగా |పతి|

13 చారుమతి భర్తయగు జయపాలుని సందర్శించినపుడు
ధన్యనయితినే ధన్యనయితి | మీనగ్నసముఖ |ధన్య|
పెండ్లియైన పిదపనేడు
మిమ్ము వీక్షించితినో నాథా |ధన్య|

14 జయంతోచు చారుమతి పాదములపైబడి
ప్రాణములిచ్చితివమ్మా | నాకును నామితుృనకును ||ప్రా||
నీదుమహిమ నెన్నమాకు దరమా
స్త్రీలకెల్ల భూషణంబ వీవెగా |ప్రతి|
అత్తింటికి పుట్టింటికి | సద్యశమును గూర్చితావు
సంతస ముదయించెను ||ప్రాణ||

సమాప్తము.

Published by K. T. Row & Sons, E. G. 60 Cop. 1000-
Printed at Sree Rajeswari Press, Rajahmundry 1947.

[illegible] हिन्दी तेलुगु बालशिक्षा

[illegible] హిందీ తెలుగు బాలశిక్ష.

[illegible] విశారద

[illegible]

పండిత నెహ్రూజీ

[illegible]

మహాత్మా గాంధీజీ

[illegible] హిందీ [illegible] వెల అర్ధరూపాయి. ముందు డబ్బు పంపినవారికే పంపబడును.

ప్రతులకు { కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు, [illegible]

స్టేజి డ్రామాలు

పారిజాతము	సూ॥ నా॥	1	4	0
బాలనాగమ్మ	జ॥ వే॥	1	4	0
రౌడి	నా॥ గో॥	1	4	0
అహల్య	మ॥ అ॥	1	8	0
తాజ్ సేజ్	అ॥ సూ॥	1	8	0
దివార్	,,	1	8	0
చరణదాస్	,,	1	8	0
మహరాజ్ శివాజి	,,	1	8	0
భక్త పోతన్న	అ॥ వి॥	1	8	0
భక్త త్యాగయ్య		1	8	0
భార్యలసమ్మె (ఏకాంకిక)	కృ॥ తి॥	1	0	0
నర్తనశాల (ఏకాంకిలు)	సా॥ జో॥	1	0	0
మళ్లీపెళ్లి	పె॥ వీ॥	1	4	0
మంగతాయి	శా॥ బ్ర॥	1	4	0
వీరతానాజీ	చం. సు.	1	0	0
పృథ్వీసంయుక్త		1	0	0
శివలీలలు	ము॥ వే॥	1	0	0

దొరుకుచోటు :

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు

సంస్కృతాంధ్ర బుక్ డిపో, రాజమహేంద్రవరము.

Sri Rajeswari Press, Rajahmundry.